చందా వివరములు
ఆంధ్ర దినపత్రిక
(ఆదివారపు సంచికతో సహా)

	రు.	అ.	పై.
సంవత్సర చందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు మాసముల చందా ...	6	12	0
నెల చందా	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

300605

భారతి సచిత్ర మాసపత్రిక
• చందా వివరములు •

సంవత్సరం చందా	...	12	0	0
అర్ధ సంవత్సర చందా	...	6	0	0
విడిప్రతి	...	1	0	0

మేనేజరు, భారతి,
మద్రాసు-1.

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 43. సంచిక 252 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 15-12-1956 Reg. No.M. 11186 పేజీలు 1 అణా

నాట్యాభివృద్ధికి ఆంధ్ర కిచ్చిన ధనం

వాడుకోనందువల్ల మద్రాసుకు దక్కింది

విశాఖపట్టణం, డిసెంబరు 12: "స్వరాష్ట్రంవచ్చి చాలా కాలం గడిచినప్పటికీ ప్రభుత్వం ఒక నృత్యకళాని కేతనం నెలకొల్పనందువల్ల కూచిపూడి నాట్య అభివృద్ధికి కేంద్ర లలిత కళా సంస్థ ఇచ్చిన 10 వేల రూపాయల ధనసహాయం మద్రాసుకు దక్కింది. ఇకనైనా రాష్ట్రప్రభుత్వం ఆలస్యం చెయ్యకుండా హైదరాబాదులో నృత్యనికేతనం ఏర్పాటు చేస్తుందని ఆశిస్తున్నాం" అని శ్రీ వడ్డాది బాపిరాజు ఇటీవల జరిగిన "నృత్య నికేతనం" ప్రారంభోత్సవంలో అన్నారు.

క్షేత్రయ్య పదాభినయ ప్రచార సమితి ఆధ్వర్యాన నెలకొల్పిన ఈ సంస్థకు కేంద్ర సంక్షేమసంఘం అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ ప్రారంభోత్సవం జరిపారు.

సభకు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు అధ్యక్షత వహించారు. శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ కూడా హాజరయ్యారు.

కుమారి ఇ. రాజ్యశ్రీ ప్రార్థనగీతం గానంచేశారు.

శ్రీమతి దుర్గాబాయి తమ ప్రసంగంలో ఇలా అన్నారు: "కేంద్ర ప్రభుత్వము లలితకళల అభివృద్ధికి చేసున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే ఆంధ్రప్రజలు ఒక సంఘాన్ని ఏర్పాటుచేసుకోవటం చాలా అవసరం. కళావేత్తలు ఇదివరకు ప్రదర్శించని ఉత్సాహంతో ఇప్పుడు కృషి చేస్తున్నారు. దేశమంతా అభివృద్ధి చెందుతూంటే, ఆంధ్రదేశంకూడా పరిస్థితితో ముఖంగా అభివృద్ధి చెందాలి. ఆంధ్ర ప్రభుత్వం పాధ్యమైనంత త్వరలో నాటకకేంద్రాన్ని నెలకొల్పగలదని ఆశిస్తున్నాను."

శ్రీ పట్టాభిరామారావు మాట్లాడుతూ నాటకకేంద్రం అవసరమే విషయం ప్రభుత్వం ఇదివరకే గుర్తించిందనీ, అయితే ఆర్థిక ఇబ్బందులవల్ల నెలకొల్పటం సాధ్యంకాలేదనీ అన్నారు. వీలైనంతత్వరలో నాటకకేంద్రాన్ని స్థాపించేందుకు కృషి చేస్తామని కూడా ఆయన హామీఇచ్చారు.

కుమారి ఉమ, కుమారి సుమతి నృత్యభంగిమలు ప్రదర్శించారు. వీరిద్దరూ శ్రీ నటరాజ రామకృష్ణ శిష్యురాళ్లు.

ఈ నెలతో 'హాలీ' ఆఖరు

ప్రభుత్వ హెచ్చరిక

హైదరాబాదు, డిసెంబరు 13: హాలీ సిక్కా ద్రవ్యాన్ని భారత ప్రభుత్వ వాణాలలోకి మార్చుకోనేందుకు లోగడ పొడిగించిన వ్యవధి 1956 డిసెంబరు ఆఖరుతో పూర్తి అవుతుంది. ఆ తేదీ తరవాతి హాలీ సిక్కా వాణాలను హైదరాబాదు స్టేట్ బ్యాంకులోగాని, ప్రభుత్వ ట్రెజరీలు, సబ్‌ట్రెజరీలలోగాని తీసుకోరు. ఆ తరువాతి వాటిని భారత ప్రభుత్వ వాణాలలోకి మార్చుకోనే అవకాశం ఉండదు. కనుక ఈ నెలఖరులోగా హాలీ సిక్కా వాణాలను భారతప్రభుత్వవాణాలుగా మార్చుకోవలసిందిగా ప్రజలకు తెలియచేస్తూ ఆర్థికశాఖ ఒక ప్రకటన చేసింది.

ఈజిప్టుకు భారత సహాయం

బొంబాయి, డిసెంబరు 13: ఈజిప్టులో దురాక్రమణ బాధితుల సహాయార్థం భారత - ఈజిప్టు సహాయ సంఘంవారు 60 వేల రూపాయల విరాళాన్ని ఒక్క రోజులో వసూలు చేశారు. దీనికి గవర్నర్ శ్రీ ప్రకాశ 500 రూపాయలు విరాళం ఇచ్చారు.

అల్జీయర్స్, డిసెంబరు 13: అల్జీరియా దేశభక్తుల నాయకుడు శ్రీ సయద్దీన్ అబ్దుల్ హమీద్‌ను ఫ్రెంచివారు నేడు ఉరితీశారు.

బుడాపెస్టులో 28 మంది మృతి

పోలీసులతో కార్మికుల ఘర్షణ

ఆర్థికస్థితి తారుమారు

బుడాపెస్టు, డిసెంబరు 13: రెండు రోజుల క్రిందట ప్రారంభమైన సమ్మె నేటితో అంతం అయినా కొన్నికొన్ని చోట్ల ఇంకా సాగుతూనే వున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ రెండు రోజుల్లోను కార్మికులకు, పోలీసులకు మధ్య సంఘర్షణలు జరిగినట్లు, వీటిల్లో 28 మంది చనిపోయినట్లు, 64 మంది క్షతగాత్రులయినట్లు గూడా తెలుస్తున్నది.

ఇంతవరకు జరిగిన అల్లర్లవల్ల, సమ్మెవల్ల హంగరీ ఆర్థిక స్థితి పూర్తిగా దెబ్బతిని పోయింది. ఈ విషయాన్ని గూర్చి నేడు కమ్యూనిస్టు పార్టీ పత్రిక ఒక వ్యాసం వ్రాస్తూ, 1945-46 నాటి దుస్థితి మళ్ళీ దేశం ఎదుర్కొనగల పరిస్థితులు కన్పిస్తున్నాయని, ద్రవ్యోల్బణ ప్రమాదం అధికమైందని, పమ్మెలు పూర్తిగా ఆగిపోయినా తిరిగి ఈ పరిస్థితి బాగుపడ్డానికి చాలాకాలం పడుతుందని ఈ పత్రిక వ్రాసింది.

ప్రభుత్వం మొన్న మంగళవారం నాడు బుడాపెష్టు కేంద్ర కార్మికుల సంఘం నాయకులు సాండోర్ రాజ్, సాండోర్ బలిలను అరెస్టు చేసినట్లు బయటికి వచ్చిన వార్తలను నేడు ధృవపరిచింది. సైనికశాసనంలో పేర్కొన్న నేరాలను చేసినవారి నందరిని ఉరితీస్తాననికూడా ఒక ఆజ్ఞాన్ని జారీచేసింది. ఈ ఆజ్ఞాన్ని నేడు హంగరీ అధ్యక్షుడు శ్రీ ఇస్త్వాన్ దోచి సంతకం చేశారు.

పర్వత ప్రాంతాల్లో తిరుగుబాట్లు

హంగరీలో పెక్స్ పర్వత ప్రాంతాలలో సాయుధబృందాలు కొన్ని చెలరేగి పనిచేస్తున్నాయి. ఈ బృందాలను అరికట్టాలని, శిక్షించాలని హంగరీ సైన్యాలు, రష్యాసైన్యాలు కలిసి పనిచేశారు గాని లాభం లేకపోయింది. మధ్య హంగరీలో డ్నాపెస్ లేక, ఉత్తర హంగరీలో ఈజర్, పశ్చిమంలో మాగ్యార్మదార్ మొదలైన పట్టణాలలో గూడా పరిస్థితి ఉద్రేకపూరితంగా వున్నట్లు, ప్రభుత్వం ఈ ప్రాంతాలలో కార్మిక సాయుధులను కొందర్ని అరెస్టుచేసినట్లు వార్తలు వస్తున్నాయి.

ఇవ్వాళ్ల హంగరియన్ పోలీసులు, సైనికులు చెలోజన్నిస్ విద్యుత్ కర్మాగారంమీద దాడి చేశారు. కార్మిక నాయకులను కొందర్ని అరెస్టు చేసినందుకుగాను ఇక్కడ కార్మికులు సమ్మెజేశారు. ఆ నాయకులను వదిలి పెట్టేదాకా పనిలోకి రామని వెళ్ళిపోయారు.

బుడాపెష్టులో రష్యన్ సాయుధ శకటాలు, హంగరీ పోలీసులు, సైనికులు గస్తీలు తిరుగుతున్నారు. నగరంలో అలజడి ఏమీ జరగడంలేదు.

ఇక అమెరికాలో నేడు హంగరీ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ

(5 వ పేజీ 3 కాలం చూడుడు)

అమెరికాకు నెహ్రూ ప్రయాణం

'తక్షణం ఫలితాలేవో కలుగుతవని ఆశ కూడదు'

మైత్రి సహకారం ఎక్కువవుతాయని ఆకాంక్ష

ఢిల్లీ, డిశం 14: "నా అమెరికా యాత్ర విషయమై విశేషంగా ప్రచారం జరగటంచూసి, నాకు కొంత భయం కలుగుతున్నది. ప్రచారమైనంతగా సత్ఫలితాలు కలగకపోవచ్చు. వెంటనే ఫలితాలు కనిపించకపోవచ్చు. నా యాత్రకు భారత ప్రజానీకమంతా తమ ఆశీర్వచనాలను ప్రసాదించాలని కోరుతున్నాను" అని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ ఇవాళ ఉదయం వాషింగ్‌టన్‌కు 'ఎయిర్ ఇండియా విమానం'లో బయలుదేరారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, మంత్రులు, విదేశీ రాయబారులు వారికి వీడ్కోలు ఇచ్చి పూలమాలలు వేశారు. వీడ్కోలు ఇవ్వడానికి వచ్చిన స్త్రీలు శ్రీ నెహ్రూకు కుంకుమబొట్టు పెట్టారు.

శ్రీ నెహ్రూ వెంట వారి కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధి, విదేశాంగశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ యన్. ఆర్. పిళ్ళై వెళ్తున్నారు.

బొంబాయి విమానాశ్రయానికి శ్రీ నెహ్రూ 11 గంటలకు చేరారు. గవర్నరు శ్రీశ్రీ ప్రకాశ, ముఖ్యమంత్రి శ్రీ బి. బి. చవాన్, శ్రీ యస్. కె. పాటిల్ మొదలైనప్రముఖులు స్వాగతమిచ్చారు.

విమానం తిరిగి 12 గంటలకు బయలుదేరింది.

శ్రీ నెహ్రూ పత్రికాప్రతినిధులు చేసిన వివిధ ప్రశ్నలకు సమాధానంగా ఇలా చెప్పారు.

"నాయాత్ర సఫలమవుతుందనే ఆశిస్తున్నాను. శ్రీ ఐసెన్‌హోవర్‌ను కలవబోవడం సంతోషం కలగజేస్తున్నది. కానీ మా సంభాషణల ఫలితంగా వీడ్కోలుమైన ఫలితం తక్షణం జరుగుతుందన్నంతగా ప్రచారం జరగడంబాగాకు గానీ శ్రీ ఐసెన్‌హోవర్‌కు గాని వ్యాయంగా లేదు. మన ఇరుదేశాల సంబంధాలూ ఇంకా బాగుపడ్డాయనే నా ఆశ. అది చాలా ముఖ్యం. అప్పుడు ఇరుదేశాలు ఎక్కువ కలిసిమెలిసి ప్రయోజనకరంగా పనిచేసే వీలు ఏర్పడుతుంది."

శ్రీ ఈడెన్‌తో కూడా మాట్లాడుతారా అని అడగగా తిరుగు ప్రయాణంలో సాధ్యపడవచ్చునన్నారు.

కైరోలో దిగుతారా అని ప్రశ్నించగా, ఈ విమానం కైరోకు వెళ్ళదని చెప్పారు. ఈ విమానం ఆబదాన్, ఇస్తాన్‌బుల్, జెనీవా, పారిస్‌మీదుగా లండన్ వెళుతుంది. అక్కడనుంచి శ్రీ ఐసెన్‌హోవర్ ప్రత్యేక విమానంలో శ్రీ నెహ్రూ వాషింగ్‌టన్‌కు వెళ్తారు.

శ్రీ నెహ్రూ 28 తేదీనాడు తిరిగి వస్తారు. చైనా ప్రధాని కూడా డిశంబరు 30 నాటికి తిరిగి ఢిల్లీకి వస్తారు. ఇద్దరూ కలసి భారతదేశానికి వెళ్తారు.

శ్రీ నెహ్రూ, కెనడాకు కూడా వెళ్తారు. కెనడా హైకమీషనరు శ్రీ ఎస్కార్ట్ రీడ్ కూడా ఇదేవిమానంలో వెళ్లారు.

బొంబాయి విమానాశ్రయంలో, బొంబాయి శాసనసభ సభాపతి శ్రీ శీలం, రష్యన్ పర్కస్ ద్వారా విమానాలైన రూ. 2 లక్షల నిధిని సమర్పించారు. శ్రీ నెహ్రూ సంతోషంతో ఆ రెండులక్షలరూపాయల చెక్కును చేతో పుచ్చుకొని పాటోతీయించుకున్నారు.

హంగరీలో 26 మంది హంగేరియన్లు, 7 వేలమంది రష్యన్లు చనిపోయినట్లు తమకు వచ్చిన వార్త ఒక్క భారత రాయబారిద్వారానేగాక, అనేక ఇతర ఆధారాలనుంచి కూడా వచ్చినది అని శ్రీ నెహ్రూ చెప్పారు.

నెహ్రూనుకలుసుకోవాలని ఈడెన్ అభిలాష

లండన్, డిశంబరు 13: బ్రిటిష్ ప్రధాని సర్ ఆంతోనీ ఈడెన్, ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకోందుకు అభిలషిస్తున్నారని బ్రిటిష్ ప్రధానిగాయ్యక హాజరుపన్న శ్రీ ఆర్. ఎ. బట్లర్ కామన్స్‌లో చెప్పారు.

నెహ్రూ లండన్‌కువచ్చినప్పుడు శ్రీ ఈడెన్, వారిని కలుసుకొని భారత బ్రిటిష్ సంబంధాలను పటిష్టం చేయడానికి కృషిచేయాలనీ, బ్రిటిష్ ప్రధాని యీ అవకాశాన్ని జారవిడువరాదనీ లేబర్ సభ్యుడు శ్రీ ఆర్థర్ మోయిల్ సూచించారు.

జమైకా, డిశంబరు 13: బ్రిటిష్ ప్రధాని సర్ ఆంతోనీ ఈడెన్, శ్రీమతి ఈడెన్, ఉభయులు స్వదేశానికి బయల్దేరివెళ్ళారు.

కాంగ్రెసు అభ్యర్థులు

ప్రదేశ సంఘం సిఫార్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 14:— ఆంధ్రప్రాంతంనుంచి లోక్ సభకు జరిగే ఎన్నికలకు ఈ దిగువ వివరించిన వారిని కాంగ్రెసు అభ్యర్థులుగా నిర్ణయించవలసిందిగా కేంద్ర కాంగ్రెసు ఎన్నికలసంఘానికి ప్రదేశ కాంగ్రెసు ఎన్నికలసంఘం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.

పాత పట్టణం: శ్రీ వి. వి. గిరి.

శ్రీకాకుళం: శ్రీ బొడ్డేపల్లి రాజగోపాలరావు.

పార్వతీపురం: బొబ్బిలి కుమారరాజా.

గోలుగొండ: శ్రీ మిస్సుల సూర్యనారాయణ. ప్రత్యేక స్థానం: గామల్లు దొర లేదా శ్రీ పీరన్న పడాల్.

విశాఖపట్టణం: డా॥ ఎం. వి. కృష్ణారావు.

కాకినాడ: శ్రీ ఎమ్. తిరుమలరావు

ప్రత్యేక నియోజకవర్గం: శ్రీ పరిపల్లి రామమనోహరరావు.

రాజమండ్రి: డాక్టరు డి. ఎస్. రాజా.

నరసాపురం: శ్రీమూగంటి బాపినీడు.

ఏలూరు: శ్రీమతి మాలే వేదకుమారి.

బెజవాడ: డాక్టరు అత్తలూంబ లేదా శ్రీ బొప్పన హనుమంతరావు.

గుడివాడ: శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య.

దివి: శ్రీ మండలి వెంకటకృష్ణారావు.

గుంటూరు: శ్రీ కొత్త రఘురామయ్య లేదా శ్రీమతి కొండా పార్వతీదేవి.

తేనాలి: శ్రీ ఎన్. జి. రంగా.

ఒంగోలు: శ్రీ నారపరెడ్డి లేదా శ్రీ వెంగళరెడ్డి.

నెల్లూరు: శ్రీ కేబాల లక్ష్మీనరసారెడ్డి. ప్రత్యేక నియోజకవర్గం: శ్రీ బి. ఎస్. మూర్తి.

కర్నూలు: శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య లేదా శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య.

మార్కాపురం: శ్రీ ఎం.ఎ.ఖాన్.

ఆదోని: శ్రీ పి. లక్ష్మీరెడ్డి.

కడప: శ్రీ ఓటుకూరి రామిరెడ్డి.

రాజంపేట: శ్రీ టి. యస్. విశ్వనాథరెడ్డి.

చిత్తూరు: శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్. ప్రత్యేక నియోజకవర్గం: శ్రీ అంజనప్ప.

అనంతపురం: శ్రీ పైడిలక్ష్మయ్య

పెనుగొండ: శ్రీ కె. వి. రామకృష్ణారెడ్డి.

సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు కార్యదర్శులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ కొమర్రెడ్డి పట్టాభిరామారెడ్డి గారలూ సహాయకార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మంత్రులు శ్రీయుతులు కళావెంకటరావు, బెజవాడ గోపాలరెడ్డి, దామోదరం సంజీవయ్య గారలూ, శ్రీయుతులు ఎన్. జి. రంగా, గొల్లపల్లి సూర్యారావు, మల్లిపూడి పళ్ళంరాజు గారలు వచ్చారు. అఖిల భారత కాంగ్రెసు ప్రతినిధులు శ్రీయుతులు టి. ఆర్. దేవగిరికర్, పి. జి. మావన్, ఎస్. ఎమ్. ఘోష్, చెల్లప్పన్‌పిళ్ళై గారలు కూడా పాల్గొన్నారు.

తూర్పుగోదావరిలో కలరా

37 మంది మృతి

ముంగండ, డిసెంబరు 11: తూర్పుగోదావరిడెల్టా ప్రాంతంలో నవంబరు ఆఖరివారంనుంచి కలరా వ్యాపించినది. కలరావల్ల ఇంతవరకు 37 మంది మృతి చెందారు.

రాజోలుతాలూకాలో కలరా వచ్చిన 23 మంది లో 14 గురు, కాకినాడ తాలూకాలో 10 మందిలో 8 మంది, అమలాపురం తాలూకాలో నలుగురు, ముమ్మిడివరంలో 11 గురు మృతిచెందారని అధికారులు చెబుతున్నారు.

ప్రజారోగ్య శాఖాధికారులు ఇప్పటివరకు ఆ ప్రాంతాలలో మొత్తం 1,28,713 మందికి కలరా ఇంజక్షన్లు ఇచ్చారని, కలరా వ్యాప్తి అరికట్టడం జరిగినదని తెలుస్తున్నది.

ప్రాంతీయ ప్రజారోగ్య శాఖాధికారి కాపన్ కె. సోమయ్య 4 రోజులుగా జిల్లాలో పర్యటిస్తూ ఈరోజు సాయంకాలం ముంగండకు వచ్చారు. వారితో శ్రీ ఎమ్. సోమశాస్త్రం, శ్రీ వి. ఎస్. రామచంద్రరావు, శ్రీ ఆర్. వి. జగ్గారావు (ఆరోగ్యశాఖ ఉద్యోగులు) కూడా ఉన్నారు. స్వ. వి.

మాచెర్లలో 7 గురి మృతి

మాచెర్ల, డిశంబరు 13: మాచెర్లలో కలరా వచ్చిన 55 మందిలో ఈ ఇంక వరకు ఏడు గురు మృతిచెందారు. 41 మంది ఇంకా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

స్థానిక వైద్య శాఖాధికారి శ్రీ పి. హరినారాయణ, ఆరోగ్యశాఖాధికారి శ్రీ ప్రగడ కలరా వ్యాప్తి అరికట్టడానికి దర్యలు తీసుకుంటున్నారు. స్వ. వి.

సత్తెనపల్లిలో మరణాలు 8 మంది మృతి

సత్తెనపల్లి, డిసెంబరు 12: ఈ నగరంలో మళూచి ఇంకా వ్యాపిస్తూనే ఉన్నది. క్రిందటివెలలో మళూచి సోకిన 40 మందిలో 8 మంది మృతి చెందారు. ఆరోగ్యశాఖవారి ప్రత్యేక సిబ్బంది మళూచివ్యాప్తి అరికట్టడానికి కృషి చేస్తున్నారు.

పోలండులో మళ్ళీ అల్లర్లు

జర్మన్ పత్రికలో వార్తలు

బెర్లిన్, డిశంబరు 13: "బెర్లినర్, జీటుంగ్" అనే పశ్చిమజర్మనీ వార్తాపత్రిక పోలండులో గూడా అల్లర్లు ప్రారంభమైనాయని, జరిగిన రెండు రోజులుగా పెత్రిన్ ప్రభృతి 12 పోలిష్ నగరాలలో అల్లర్లు ప్రారంభం అయినాయని వ్రాస్తున్నది.

ఈ అల్లర్లు రష్యాకు వ్యతిరేకంగా ప్రారంభమైనాయి. పోలండు కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి వీటిని సర్దుబాటు చెయ్యాలని, ఇవి విస్తరించకుండా చెయ్యాలని ప్రయత్నిస్తున్నాడు అని గూడా ఈ పత్రిక వ్రాస్తున్నది.

ఇతర పత్రికలు ప్రచురిస్తున్న వార్తలనుబట్టి పూర్వం తూర్పు ప్రష్యాగా వున్న ప్రాంతంలో ఓలెక్కో అనే చోట, తూరన్ దక్షిణంగా నోవిసిమూనిక్ అనేచోట, ఇక్కడికి దక్షిణంగా 14 మైళ్లు దూరంలోవున్న నీన్‌జావా అనేచోట, సైలీషియాలో లెబ్నిపా అనేచోట గూడా అల్లర్లు ప్రారంభం అయినట్లు తెలుస్తున్నది.

ఓలెక్కోలో ప్రదర్శకులు పోలీసు స్టేషనుమీదా దాడిచేసినట్లు, ఖైదీలను విడిపించినట్లు, మరికొన్ని పత్రికలు వ్రాస్తున్నాయి. కోప్నోట్ అనేచోట పోలిష్ పౌరులకు, రష్యాసైనికులకు సంఘర్షణలు జరిగినట్లు గూడా ఈ పత్రికలు వ్రాస్తున్నాయి. తూర్పు ప్రష్యాలో రష్యాసైనికుల జారకుండా మీద "రష్యన్లు అంతా ఇళ్లకువెళ్లండి" అంటూ కాగితాలు అంటించినట్లు గూడా ఈ వార్తలవల్ల తెలుస్తున్నది.

రెండు ప్రభుత్వాలపై పోరాటం

బొంబాయి, డిశం 13: హంగరీలో సాగుతున్న స్వాతంత్ర్య పోరాటానికి ప్రపంచంలోజరుగుతున్న స్వాతంత్ర్య పోరాటాలకు ఏమీ సంబంధంలేదు. ప్రపంచంలో ఈ పోరాటం అతి విశిష్టమైంది. దీన్ని అందరూ బలపరచాలి అని ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ అశోక మెహతా నేడు విశదం చేశారు.

"ప్రపంచంలో ఒక ప్రభుత్వంమీద ఒక ప్రజ ఎగురు తిరగడం అంటూ మనం చాలాచోట్ల చూశాము. కాని హంగరీలో ప్రజలు ప్రభుత్వంమీదనే గాక, ఆ ప్రభుత్వానికి అండగా వున్న ఇంకో పెద్దరాజ్యంమీద గూడా బహిరంగంగా తిరుగుబాటు సాగిస్తున్నారు. ఈ పోరాటానికి, బలసలలో జరిగే స్వాతంత్ర్య పోరాటానికి ఏమీ సంబంధంలేదు. హంగరీ పోరాటం అంతకన్నా కొత్త దశలో ప్రవేశించింది. దీన్ని అంతా బలపరచాలి" అన్నారు.

గోల్డుకోస్టుతో టోగోలాండ్

ఐక్యానికి సమితి ఆమోదం

న్యూయార్కు, డిశంబరు 13: టోగోలాండ్ పై బ్రిటిష్ ధర్మకర్తృత్వ అధికారానికి స్వస్తిచెప్పి స్వతంత్ర గోల్డుకోస్టుతో సమైక్యం కావటానికి సమితి సర్వసభ్య సమావేశం ఆమోదించింది.

స్కాట్లండ్‌లో అణు విద్యుత్కేంద్రం

లండన్, డిశం 13: 33 లక్షల కిలోవాట్ల శక్తిని ఉత్పత్తి చేయగల అణుశక్తి ఉత్పత్తి కేంద్రాన్ని స్కాట్లండులో కట్టడానికి బ్రిటిష్ ప్రభుత్వం నిశ్చయించుకుంది. ఇది ప్రపంచంలో కల్లా పెద్ద కేంద్రంగా రూపు పొందగలదని భావించబడుతున్నది.

ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
సమ్మేళనము.
వరంగల్లు పట్టణమున ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సమ్మేళనము 22, 23 డిసెంబర్ 1956 తేదీలలో జరుగును. కావున వైశ్య సోదర సోదరీమణులంతా దయచేయప్రార్థన.
ఇట్లు,
జె. లక్ష్మీనారాయణ, బి. ఎ. ఎల్. ఎల్. బి. అడ్వొకేట్.
ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి.

$4\frac{1}{4}$%, 20 సం॥ల డిబెంచర్లు
జారీ విలువ రు. 99-8-0.

4%, 15 సం॥ల డిబెంచర్లు
జారీ విలువ రు. 98-8-0.

మద్రాసు ప్రభుత్వము చే పూచీ యివ్వబడినది.
మద్రాసు కో-ఆపరేటివ్ సెంట్రల్ ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంక్ లిమిటెడ్
పోస్టు బాక్సు నెం. 609, మైలాపూరు, మద్రాసు-4.
చెల్లించిన ధనము, రిజర్వులు రు. 39.48 లక్షలు,
అధ్యక్షుడు: శ్రీ ఎస్. ఎస్. రామలింగం, బి. ఏ; Dip. in Pol & Pub Adm.

$4\frac{1}{4}$% 1967-77 డిబెంచర్ల జారీ విలువను, 85 లక్షలకు పరిమితము చేయబడినది. జారీవిలువ నూటికి రు. 99-8-0. పై డిబెంచర్ల చందాలు 31-12-56 వరకు అంగీకరింపబడును కానీ యీలోగా పై మొత్తము యించుమించు వసూలైన యెడల ముందుగానే ముగింపబడును. దరఖాస్తు వెంట పూర్తి మొత్తం పంపవలెను.

4% 1965-72 డిబెంచర్లు, జారీ విలువ రు. 15 లక్షలకు పరిమితము చేయబడినది. జారీవిలువ నూటికి రు. 98-8-0. పై డిబెంచర్ల చందాలు 31-1-1957 వరకు వసూలు చేయబడును కానీ యీలోగా పై మొత్తము యించుమించు వసూలైన యెడల ముందుగానే ముగింపబడును. దరఖాస్తు వెంట పూర్తి మొత్తం పంపవలెను.

ఈ డిబెంచర్లు ఇండియన్ ట్రస్టు సెక్యూరిటీలు. మరియు 1938, ఇన్సూరెన్సు చట్టము ప్రకారమున్ను, 1949 బ్యాంకింగు కంపెనీల చట్టము ప్రకారమున్ను, అంగీకరింపబడిన సెక్యూరిటీలు. ఈ డిబెంచర్లు మెచ్యూరు కాగానే చెల్లించుటకుగాను విడుదల నిధి యేర్పాటు చేయబడియున్నది.

ఇతర వివరము, దరఖాస్తు ఫారములు శేక్రటరీ నుండి లేక యే బ్రోకరు నుండి లేక రాష్ట్రములోని కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల నుండిగాని పొందవచ్చును.

ఓ. వి. చిన్నస్వామి,
శేక్రటరీ.

మదరాసు రేసులు 1956-57.

(S.I.T.C. రేసింగు రూల్సు ప్రకారం)
డిసెంబరు సమావేశం

ఆదివారం 16-12-56
"ఎం. సిటీ ఎం చిదంబరం సెట్టియార్ మెమోరియల్" కప్.

ఆదివారం 23-12-56
"బి. పోచేకన్ మెమోరియల్" కప్
"స్టూవర్డ్సు" కప్

స్మాల్ కాజెస్ కోర్టు మద్రాస్.
ఎస్. నెం. 6629/56.
వాదులు:-మెం॥మూర్యువల్ ట్రేడర్స్, ప్రతివాదులు:-మెం॥పచ్చి పులుసు వెంకట చిన్నయ్య అండ్ సన్సు, విజయవనరం.
రు. 95-10-9 లు రాబట్టుకొన దాఖలైన పైదావా ఆఖరుతీర్పునం నిమిత్తమై 8 వ జడ్జిగారి యెదుట 24-12-56 ఉ. 11 గం॥లకు వాయిదా వేయబడినది.
ఏ. ఎన్. రాజగోపాలన్,
వాదుల అడ్వకేటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
విద్యుచ్ఛక్తి శాఖ

క్రింద వివరించిన ప్రకారం గూడూరు మండలి డిపార్టుమెంటు సెంట్రల్ స్టోర్సులో లభించగల తుక్కు సామగ్రి కొనుగోలుచేసి తీసికొనివోవుటకు వీలుచేసిన టెండర్లు 5-1-1957 తేదీ మ॥ 2 గం॥ల లోగా దాఖలు చేయ కోరబడుచున్నవి.
1. ఎ. పి. ఎస్. ఆర్. స్క్రాప్-సుమారు 27,468 పౌనులు.
2. కాపర్ స్క్రాప్ - సుమారు 5,678 పౌనులు.
3. బరక్ స్క్రాప్ - సుమారు 98,384 పౌనులు.
కొనదలచినవారు టెండరువివరములను ఆఫీసుమండలి చీఫ్ అకౌంటెంటు గారిద్వారా అమ్మకపు పన్నుతో సహా చేరి రు. 1-0-8 స్వయంగా లేక మనిషి చూపిన్న ద్వారా చెల్లించి పొందవచ్చును. చెక్కు లేక డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించినచో ఆలస్యము జరుగవచ్చును.
ఏ. తిమ్మయ్య,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
కర్నూలు సర్కిల్, బళ్లారి.

భారత ప్రభుత్వము (ఆహార శాఖ)
టెండరు నెం. CL. 1/91560/56/A-6
బియ్యపుబస్తాల రేకుద్వారా 1957-58 [illegible] భారతప్రభుత్వం వారు తిన [illegible], ఆహార ధాన్యములు, [illegible]లు, పండదార, మరియు [illegible] పరకలు హాండిల్ చేయుటకు [illegible] ఏజెంట్లను నియమించుటకై, [illegible] డైరెక్టర్ (ఫుడ్), సదరన్ రీజన్ మద్రాసు వారు టెండర్లు కోరుచున్నారు. ఈనోటీసు నెంబరు సమూహ టెండర్లు, 2-1-57, తేదీ మ॥ 3 గం॥ ల లోగా నిర్వయించిన టెండరు ఫారములలో వారికి చేరవలెను. (ఈ ఫారములు మార్చుకొనగూడదు) వివిధ నెం. 20, లజ్ అవిన్యూ, మైలాపూర్, మద్రాసు 4 మండలి వారి ఆఫీసుద్వారా, ఫారము 1 టికి రు 5/ వంతున చెల్లించి పొందవలెను. (ఈసొమ్ము తిరుగురాదు.)
DA-401 (27)

సంఘబలం ఉంటేనే మద్యనిషేదం
నరసింగరావు హితవు

బద్వేలు, డిసెంబరు 12: "తాగుడు దురలవాటు పోవాలంటే శిక్షలు పోలీసులు, మేజస్ట్రేట్లు చేయరలిసిందేం లేదు. మద్యం సేవించేవారిని సంఘం నిరసించి వారిమీద వత్తిడి తీసుకురావాలి. ఆదరణతో వారి దురలవాటు మాన్పాలి" అని మద్యనిషేదమంత్రి శ్రీ ఎం. నరసింగరావు ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

సభకు శ్రీ బి. రామిరెడ్డి అధ్యక్షత వహించారు.

మంత్రి ఇలా అన్నారు: "ఎక్సైజ్ శాఖ మంత్రిగా నా పని చాలా విచిత్రంగా ఉన్నది. హైదరాబాదులో మద్యనిషేదం చట్టరీత్యా అమలులో లేదు కాబట్టి తెలంగాణాలో ఒక విధంగానూ, ఆంధ్రప్రాంతంలో మరో విధంగా మా పేను ప్రవర్తించవలసి వస్తోంది. తెలంగాణాలో కూడా మద్య నిషేదం అమలు జరిపే పక్షంలో ప్రభుత్వానికి మరో 4 కోట్ల రూపాయల ఆదాయం తగ్గిపోతుంది."

"పూర్వం మద్యం సేవించేవారిని పెళ్లివయ్యేటం మొదలైన విధానాల ద్వారా సంఘం వ్యక్తులమీద వత్తిడి తీసుకురాగలిగేది. నిజానికి ఇలాంటి విధానమే చాలా మంచిది. మద్యనిషేధటాన్ని అమలుజరపవలసిన బాధ్యత కేవలం ప్రభుత్వోద్యోగులది మాత్రమే కాదని సంఘం గుర్తించాలి."

"ప్రభుత్వం ఒకవంక మద్యపాన నిషేధ కార్యక్రమాలు అమలు జరుపుతూ మరోవంక నిరా అలవాటును సమర్థించటం సవ్యంగా లేదని నేను భావిస్తున్నాను.

మహిళా సంక్షేమ కేంద్రం సందర్శన

కడప, డిశంబరు 18: మంత్రి శ్రీ యం. వరసింగరావు రాయచోటిలోని మహిళా సంక్షేమ కేంద్రాన్ని సందర్శించారు. శ్రీమతి చిన్నమ్మ స్వాగతమిచ్చారు. కేంద్ర కార్యకలాపాలు తెలిపారు. వివిధ శాఖలు చూపించారు. అరికి కిటికీ తెరను మంత్రికి బహుకరించారు. ఒక సమ్మం తెరను మంత్రి కొన్నారు.

పట్టుపని శాఖలో జరిగే కృషి నిరసాదార్థ ఛీఫ్ ఇంజనీరు శ్రీ దుర్గాని వివరించారు. తగిన వైద్యసదుపాయాలు లేకందున ఆర్థిక స్తోమతి చాలనందున, కొన్ని అయిన వెంటనే బాలింతలను పంపివేయవలసి వస్తోందని శ్రీ మంత్రి చిన్నమ్మ మంత్రికి విన్నవించారు.

మంత్రి మహిళల స్థితిగతులను విచారించారు. క్రొత్తగా నిర్మాణం లో వున్న ఇళ్ళను చూశారు. భోజన కార్యకర్తల పనితీరు సంతృప్తికరంగా ఉన్నదని ప్రశంసించారు.

ప్రకటన

బాపట్ల గ్రామములో పదవవార్డులో పున్న, గోవు శాలీశ్వరరావుగారి మేడ యింటిని ఋణముల తీరుమేరకు నిమిత్తం తేది 29.11.56 తేదీన బహిరంగ వేలం జూలకంగా విక్రయిరదబడినది. కనుక యిదివరకు తెలియచేసిన ఋణదాతలు గాక యింకను ఎవరైన యుంటే ది 20-12-56 వ లోగా మధ్యవర్తి గల్లి ఆదిశేషయ్యగారికి తెలుపవలెను.
గల్లి ఆదిశేషయ్యలు.

పాత్రుడుగారి 'బాలసంజీవిని' (Regd)
పిల్లల లివర్ అండు స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డా. పిల్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు
19, దక్షిణ మాడావీధి, మైలాపూరు, మదరాసు-4. Phone : 71854.
బ్రాంచి: 7, పారంగపాణి కోవిల తూర్పువీధి, కుంబకోణం.
అన్ని మందుల షాపులలోను దొరుకును.

దక్షిణ రైల్వే
నోటీసు

1956 నవంబరు 23 వ తారీఖున నెం. 608 మద్రాసు - టూటికోరిన్ ఎక్స్ ప్రెస్ దక్షిణ రైల్వే మీద అరియలూరు-కల్లకుడిపేటల మధ్య ఘోరప్రమాదమునకు లోనైనందున, ఇందుకు సంబంధించిన నష్టపరిహారములు గోరు వారు ప్రమాదము సంభవించిన తేదీనుండి 8 నెలలు లోపుగా ఈ దిగువ తెల్పిన క్లయిమ్స్ కమీషనర్ వారికి తెలియపరచవలసినదిగా 1890 ఇండియన్ రైల్వేల చట్టము IX సెక్షను 82 (సి) క్రింద యిందుమూలముగా అందరికిని తెలియపరచడమైనది.

2. దరఖాస్తులు 1950 రైల్వే అక్సిడెంట్సు (కాంపెన్‌సేషన్) రూల్సు లోనిరూలు II లో వివరించిన విధముగా నుండవలెను. ప్రతి దరఖాస్తులోను ఈ దిగువ పేర్కొనిన వివరములుండవలెను.

(i) ఎవరి తరఫున నష్టపరిహారము గోరబడుచున్నదో, అవ్యక్తి ప్రమాదమునకు లోనైన ట్రయినులో ప్రయాణీకుడా?

(ii) అట్టి వ్యక్తికి తగిలిన గాయ వివరములు (చనిపోయినచో చనిపోయిన తేది)

(iii) గాయములు తగిలిన లేక చనిపోయినవ్యక్తి వయసు;

(iv) గాయములు తగిలిన లేక చనిపోయిన వ్యక్తియొక్క సెలసరి ఆదాయము;

(v) ప్రమాదమువల్ల జంతువులుగాని సామానులుగాని పోగొట్టుకొన్నచో నష్టపోయినను, విలువ తగ్గినను వాటి వివరములు;

(vi) నష్టపరిహారము గోరు మొత్తం.

3. ప్రతి దరఖాస్తును ఈ దిగువ తెల్పిన క్లయిమ్స్ కమీషనరుగారికి గాని లేక ఈ పని నిమిత్తమై వారిచే నియమింపబడిన ఉద్యోగులకుగాని రిజిస్టర్డు పోస్టులోగాని లేక స్వయముగాగాని పంపవలెను. అట్టి దరఖాస్తులు ఏవైనను కమీషనర్ గారిచే మరొకవిధముగా తెలియపర్చనట్లయితే తప్ప డూప్లికేటులో ఉండి దరఖాస్తుదారుని యొక్క సంతకము కలిగినదై యుండవలెను.

4. దరఖాస్తుఫారములో తెల్పిన వివరములన్నియు తనకు తెలిసినంత మటుకు సత్యమని తెలియపరచు ఒక సర్టిఫికేటుప్రతి దరఖాస్తుతో పంపవలెను.

వి. రత్నం ముదలియార్,
క్లయిమ్స్ కమీషనర్, మద్రాసు బీచ్ రైల్వేస్టేషన్ బిల్డింగ్స్
1 లైన్ బీచ్, మద్రాసు-1; 11-12-56.

మోటారు రవాణాపై ప్రభుత్వాధ్యర్యం
కార్మికుల వినతి

విజయవాడ, డిసెంబరు 10: మోటారు కార్మికసంఘ వార్షిక సమావేశం నిన్న శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.

శ్రీ యస్. వి. సుబ్బరాజు సభను ప్రారంభించారు. జనాబ్ అబుల్ రహీం నివేదిక సమర్పించారు. కోశాధికారి శ్రీ కేశవరావు జమాఖర్చు నివేదిక సమర్పించారు.

తెలంగాణాలోని ప్రభుత్వ రోడ్డు రవాణా విధానాన్ని రాష్ట్రీకరించి కిపంపజేయాలని, పదేపి లారీలకు కలిపి ఒక శాఖను ఏర్పరచాలని త్రైపాక్షిక సంఘ సిఫార్సులు అమలుపరచాలని కోరుతూ తీర్మానాలు చేశారు. ప్రధాన పట్టణాలలో లారీలు నిలిచే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రాంతీయ రవాణా అధికారసంఘంలో సానిక ప్రతినిధులను తీసుకోవాలని కోరారు. జిల్లాలోని రహదార్లు బాగుచేయించాలని కోరారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల కనుగుణంగా జీతాలు పెంచాలని కోరారు. నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు, శ్రీ టి. కె. విశ్వనాథం ఉపాధ్యక్షులు - టి. అప్పారావు, చిక్కాల రామారావు, టి. వెంకటేశ్వరరావు, కార్యదర్శి - శ్రీ అబ్దుల్ రహీం సహాయ కార్యదర్శులు. గూడూరు బాలకోటయ్య, శోభనాద్రి, బి. సుబ్బారెడ్డిగారలు, కోశాధికారి - శ్రీ అనంతసేని వెంకటరత్నం, మరో 15 మంది సభ్యులు, 1957 మే లోగా జిల్లా సుపరిపాలనపై నివేదిక సమర్పించారు.

నకళ్ళుతీసే నవీన యంత్రం

మద్రాసు, డిశంబరు 18: "డెలీకాంబి" అనే ఫోటో కాపీయింగ్ యంత్రాన్ని కనిపెట్టిన డా॥ వాల్టర్ ఈస్టీన్ (పశ్చిమ జర్మని) నిన్న వ్యాపార సంస్థలకు చెందిన కొందరి ఎదుట ఆ యంత్రాన్ని ప్రదర్శించి వివిధ ఉపయోగాలను వివరించారు. ఈ యంత్రానికి ఎటువంటి వ్రాతలనుగాని దస్తావేజులనుగాని కొట్టి తీయాలంటే ఫోటోపటి ప్రతిబింబంలాగా నకలు చేయగల శక్తి ఉన్నదని ఆయన నిరూపించారు. ప్రతి కార్యాలయానికి వ్యాపారస్థులకు యీ యంత్రం అత్యుపయుక్తమైనది. ఒక నిమిషంలోగానే నకళ్లను తీయటానికి ఉపయోగపడ గలదని అన్నారు. దీనివల్ల చాలా ప్రయోజనాలు ఉన్నందున భారతదేశంలో యీ యంత్రాలు ఎక్కువగా దిగుమతి కావటానికి దిగుమతి నిర్బంధాలను సడలించి సుంకం తగ్గించడం కూడా జరగాలని డా॥ ఈస్టీన్ విన్నవించారు.

భారతదేశంలో యీ యంత్రాలకు ఏజెంట్లు అయిన వాల్టాప్ లిమిటెడ్ మద్రాసు శాఖ మేనేజరు శ్రీ టి. యస్. నారాయణయ్యర్ డా॥ ఈస్టీన్‌ను అతిథులకు పరిచయం చేశారు.

వెట్రో మర్కీ సంగీతంపోటీలు

మద్రాసు, డిశంబరు 12: సినిమాలలో కొత్త "స్టీరియో" గాయకులను ఎన్నికకు నెందుకు వెట్రో-మర్కీ కంపెనీ దక్షిణదేశంలో ఏర్పాటు చేయదలచిన సంగీతపోటీ ప్రారంభ పరీక్ష డిశంబరు 17 వ తెదీలు ఆరంభమవుతుంది. సంగీత దర్శకుడు శ్రీ సి. రామచంద్రన్, శ్రీ రాజేశ్వరరావులు యీ ప్రారంభ పోటీలకు న్యాయమూర్తులుగా ఉంటారు.

పోటీలో పాల్గొనటానికి దరఖాస్తులు అనుకున్నదానికన్న ఎక్కువగా వచ్చాయి. ఇంకా ప్రతిరోజూ అందుతూ ఉన్నాయి. ముగింపు తేదీ డిశంబరు 25.

దక్షిణ భారతదేశంలో యీ సంగీత ప్రారంభంకడపటిపోటీలు మహమ్మద్ ఇబ్రహీము కంపెనీ భవనంలో జరుగుతాయి.

మద్రాసు సోపలిస్టులు

మద్రాసు, డిశంబరు 12: మద్రాసు నగర పోలిస్టుపారీ కార్యవర్గం గత 9 వ తేదీని సమావేశమై శ్రీ జి. కణ్ణన్‌ను (ప్యారికంపెనీ) నూతన అధ్యక్షునికి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ క్రిందివారు కార్యకర్తలుగా ఎన్నికయ్యారు. శ్రీయుతులు-యస్. సి. సి. ఆంతోనిపిళ్లై, జి. మురహరి, జి. బలరామన్, రాజారావు, ఆర్. మునుస్వామి, కే. వి. ఆదిమూలం, కే. బహుమన్, యం. వీరరాఘవన్, సి. కే. నారాయణన్, డి. యం. పోబిల్, ఇందిరపతి, కే. పి. చాముండీశ్వరన్, వేలాయుధన్.

పంచాయతీ అధ్యక్షుల సంఘం

పాతపట్నం, డిసెంబరు 12: శ్రీకాకుళం జిల్లా పాతపట్నం తాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ అంగూరు వరసింహం, ఉపాధ్యక్షుడుగా శ్రీ బగిరి రఘురాస్ చౌదరి, కార్యదర్శిగా బాలురోయ జగన్నాథం, సంయుక్త కార్యదర్శిగా శ్రీ వామగిరి లక్ష్మణమూర్తి, కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా శ్రీ సుర్ల చంద్రయ్య, శ్రీ కిల్లంశెట్టి పాంబమూర్తి, శ్రీ మల్లాగెడ్డి సత్యనారాయణ, శ్రీ లంకా రామమూర్తి, శ్రీ భజిరథసాహు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రణాళికలను అర్థం చేసుకోవాలి
యువతీ యువకులకు హితవు

రాజమండ్రి, డిశంబరు 11: దేశాభివృద్ధికై రూపొందిస్తున్న వివిధ పంచవర్ష ప్రణాళికలను విద్యార్థులు, విద్యార్థినులు, క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని అని జయప్రదం కావడానికి తోడ్పడాలని శ్రీమతి దురాబాయి దేశముఖ్ యీ నెల 7 వ ప్రభుత్వ ఆర్టు కళాశాల విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ కోరారు. శ్రీ టి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో శ్రీ అంబేద్కర్ మృతికి సభ సంతాపం వెలిబుచ్చింది. శ్రీ హరి ఆదిశేషు స్వాగతమిస్తూ శ్రీమతి దుర్గాబాయి సంఘ సేవాశక్తిని, కృషిని ప్రశంసించారు. శ్రీ పి. సుబ్బారావు, శ్రీమతి కె. శకుంతల సంఘ సేవాసమితి నివేదికలు సమర్పించారు.

శ్రీమతి దుర్గాబాయి మాట్లాడుతూ రాజ్యాంగ రచనలో శ్రీ అంబేద్కర్ పాత్రను స్మరణకు తెచ్చారు. అనేక విద్యాసంస్థలను నెలకొల్పి దేశానికి ఎంతో సేవచేశారని ప్రస్తుతించారు.

యువతీ యువకులు సుస్థిరమైన వారికి ఉజ్వల భవిష్యత్తు, తక్కువ అవకాశాలు కలవని, ప్రణాళికలను అవగాహన చేసుకోవాలని కోరారు. పంచవర్ష ప్రణాళికలు ఇంతటితో ఆగవని ఇంకా అనేకం రూపొందగలవని చెప్పారు.

రాయచోటిలో నరసింగరావుకు స్వాగతం

కడప, డిశంబరు 11: రహదార్ల శాఖా మంత్రి శ్రీ ఎం. వరసింగరావుకు రాయచోటిలో శాసన సభ్యుడు శ్రీ వై. ఆదినారాయణరెడ్డి స్వాగతమిచ్చారు. తాలూకా కాంగ్రెసు కార్యవర్గసభ్యులు స్వాగతం చెప్పారు. కాంగ్రెసు పక్షం తరఫున శ్రీయుతులు ఆదినారాయణరెడ్డి, టి. చంద్రశేఖరరెడ్డి మంత్రికి వినతి పత్రం సమర్పించారు. దానిలో వారు జిల్లాలోని లోడు పరిస్థితులను వివరించి మరికొన్ని కొత్తరోడ్లను నిర్మించాలని కోరారు. ప్రభుత్వానికి గల ఆర్థిక వనరులను బట్టి అత్యవసరమైన నిర్మాణాలకు పూనుకుంటామని శ్రీ వరసింగరావు హామీ ఇచ్చారు.

బళ్లారి కాంగ్రెసు అభ్యర్థులు

బళ్ళారి, డిశంబరు 12: రాబోయే ఎన్నికలలో కాంగ్రెసు తరఫున పోటీచేసే అభ్యర్థులను నియమించడానికి అభిప్రాయాలు సేకరించే నిమిత్తం శాసనసభ్యులు శ్రీ ఎమ్. మరియప్ప డిసెంబరు 8 నుంచి 11 వరకు అక్కడ ఉన్నారు. వారు జిల్లా, తాలూకా సంఘాల కాంగ్రెసు కార్యకర్తలతో సమాలోచనలు జరిపారు.

కాంగ్రెసు ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం తెలిసినవారిని కాంగ్రెసు అభ్యర్థులుగా ఎన్నుకొనడానికి దోహదమవుతుందని శ్రీ మరియప్ప అన్నారు. ఈ జిల్లానుంచి కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచేయడానికి 26 మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. ఈ జిల్లాకు శాసనసభలో 8 స్థానాలు ఉన్నవి. (స్వ. వి.)

మధిర నియోజకవర్గం

మధిర, డిసెం 10: రానున్న ఎన్నికలలో పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థులను నియమించడానికి అభిప్రాయాలు సేకరించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ఎన్నికసంఘ ప్రతినిధి శ్రీ జనార్దన్‌రెడ్డి మధిరకు వచ్చారు. మధిర నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేయడానికి శ్రీ బొమ్మకంటి సత్యనారాయణను చాల సంస్థలు బలపరచినవని తెలుస్తున్నది. పార్లమెంటు ఎన్నికలకు శ్రీ కీలం సిద్ధారెడ్డి ప్రముఖకాంగ్రెస్ వాదులు బలపరచినట్లు కూడా తెలుస్తున్నది. (స్వ. వి.)

రాజమండ్రి నియోజకవర్గం

ఏలేశ్వరం, డిసెం 8: రాజమండ్రి నియోజకవర్గం నుంచి పార్లమెంటుకు పోటీచేసే అభ్యర్థిని నియమించే విషయమై అభిప్రాయాలు సేకరించడానికి ఆంధ్రప్రదేశ్ ఎన్నికసంఘ ప్రతినిధి శ్రీ పి. మాధవవర్మ డిసెంబరు 6 వ పెద్దాపురం జిల్లాబోర్డు సత్రంలో చాల మందిని కలుసుకున్నారు. కులమత భేదములు పాటించక తగిన అభ్యర్థిని నియమించాలని వారికి శ్రీ మండక అప్పారావు విజ్ఞప్తి చేశారు. (స్వ. వి.)

విజయవాడ నియోజకవర్గం

జగ్గయ్యపేట, డిశంబరు 11: విజయవాడ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసే వారిని నియమించడానికి అభిప్రాయాలు సేకరించే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికసంఘం ప్రతినిధి శ్రీమతి వోడగం అమ్మన్నరాజా నిన్న ఈ ప్రాంతంలో పర్యటించారు. విజయవాడ పట్టణ కాంగ్రెసు సంఘం, నందిగామ, జగ్గయ్యపేటలలోని కాంగ్రెసు కార్యకర్తలు జిల్లా తాలూకా సంఘాల కార్యకర్తలు విజయవాడ నియోజకవర్గానికి శ్రీ వై. రామబ్రహ్మం అభ్యర్థిత్వం బలపరిచినట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

పతిత స్త్రీల శరణాలయం
రాజమండ్రికిఅవకాశంలేదు

రాజమండ్రి, డిసెంబరు 8: హితకారిణీ సమాజ సభ్యులు శ్రీ వీరేశలింగం పంతులు తోటను ప్రభుత్వానికివ్వలేక పోయినందుకు శ్రీమతి దుర్గాబాయి విచారం వెలిబుచ్చారు.

వ్యభిచార గృహాలనుంచి రక్షింపబడిన స్త్రీలకు ఇతరత్రా జీవనోపాధి మార్గాలు కల్పించి వారిని ఉద్ధరించేందుకు దేశంలో ప్రథమంగా రు 7 లక్షల ఖర్చులో ఒక శరణాలయం ఇక్కడ నెలకొల్పాలన్న పుష్పేశంతో వచ్చామని, ప్రభుత్వం యీ శరణాలయానికి వీరేశలింగం పంతులుగారి పేరు పెట్టాలని కూడా అనుకున్నదని కాని ఆ అవకాశాలు జారిపోయినందుకు చాలా విచారం, విస్మయం కలుగుతున్నాయని శ్రీమతి దుర్గాబాయి జీవకారుణ్య సంఘ సభ్యులతో మాట్లాడుతూ చెప్పారు.

జీవకారుణ్య సంఘానికి చెందిన 14 ఎకరాల తోటను స్వీకరించవలసిందిగా స్వామికారుణ్యానందకోరారు శ్రీయుం. అరవిందం, శ్రీ సి. వి. సుబ్బారావు నివేదికలు సమర్పించారు.

కల్లు-సారా పాట తిరిగి పెట్టాలి
మంత్రికి ఏలూరు కాంగ్రెసు వాదుల వినతి

ఏలూరు, డిసెంబరు 10: పట్టణంలో చాకచక్యాలు ఏర్పాటుచేసి పాతబియ్యం రేటు 7 అణాలు, క్రొత్త బియ్యం 6 అణాలు వంతున అమ్మించి పేదప్రజలను రక్షించాలని కోరుతూ మంత్రి శ్రీ గోపాలరెడ్డికి నిన్న జాతీయ కార్మికసంఘం, కాంగ్రెసు శిబిరం, తరఫున మండిక అప్పలస్వామి, కొప్పల సత్యనారాయణగారలు ఒక వినతిపత్రం సమర్పించారు. ఎన్నికలలో ఈ ఆహారసమస్యను కొన్ని రాజకీయ పక్షాలు పుపయోగించుకుంటే, అవకాశం కల్పించరాదని కోరారు.

మద్యనిషేధం మూలంగా అక్రమ సారా వ్యాపారం విరివిగా సాగడం, ప్రజలు ప్రభుత్వానికి దూరమవడం జరుగుతోందని కనుక తిరిగి కల్లు, సారా పాటలు పెట్టించి, ప్రభుత్వాదాయం వృద్ధిచేసుకుని కాంగ్రెసు ప్రతిష్ఠ కాపాడాలని విన్నవించారు.

సరుకులు ఇళ్ల దగ్గర వప్పగించే పద్ధతి
విజయవాడలో నదుపాయం

విజయవాడలో డిసెంబరు 12: రైలు స్టేషనులో దిగుమతులైన సరుకులను యజమానుల ఇళ్ళకు తీసుకవచ్చి వప్పగించేపద్ధతిని దక్షిణ రైల్వే ప్రాంతీయాధికారి శ్రీ సి. వి. విమానన్ ఉదయం ఇక్కడ ప్రారంభించారు.

సభకు పట్టణ రోటరీక్లబ్బు అధ్యక్షుడు శ్రీ కూకేటి రామమోహన రావు అధ్యక్షతవహించి నూతన సదుపాయాన్ని కలిగించినందుకు రైల్వే అధికారులను ప్రశంసించారు.

రెండవ పంచవర్షప్రణాళిక కాలంలో విజయవాడ రైలు స్టేషనులో ప్రయాణికులకు విశ్రాంతి మందిరం వగైరా వదుపాయాలు కల్పిస్తారని శ్రీ విమానన్ తెల్పారు.

కడపలో పాలిటెక్నిక్ కళాశాల
మంత్రికి విజ్ఞప్తి

కడప, డిశంబరు 11: రాయలసీమ ప్రాంత విద్యార్థుల సౌకర్యంకోసం ఇక్కడ ఒక పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చెయ్యాలని పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ రహిమ్ తుల్లా (శాసనసభ్యుడు) ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ ఎం. వరసింగరావుకు విజ్ఞప్తి చేశారు.

పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వం ఇప్పుడు యోచిస్తున్నట్లుగా తిరుపతిలో ఏర్పాటు చేసినట్లయితే కడప జిల్లాలోని అనేకమంది బీద విద్యార్థులకు నిరుపయోగంగా ఉంటుందని ఆయన మంత్రికి విన్నవించి, మంత్రి మండలిలోని తమ మిత్రులకు వివరించవలసిందిగా కోరారు.

కాటూరులో సహకార బ్యాంకు

కాకినాడ, డిశంబరు11: కాటూరు కేంద్రంలో ఒక బహుళార్థ సాధక సహకార బ్యాంకు స్థాపించడానికి నిర్ణయం జరిగినది. ఈ బ్యాంకు కాటూరు, ఆలత్తూరు, చిన్నపాలపేడు, మంగాపెద్దూరు, కంచనపుత్తూరు, గాజులపెద్దూరు, కొరాకొల్లు, పార్లపల్లె, కొత్తపాళెం, నీర్పాకకోట కాంపాళెం, బుచ్చినాయుడు ఖండ్రిక గ్రామాలకు కేంద్ర సహకార బ్యాంకుగా పనిచేస్తుంది.

ఈ బ్యాంకు సాధనకు ఆయా గ్రామాలప్రజలు 10,000 రూపాయలు మూలధనంగా సేకరించి ఇవ్వవలసి ఉన్నది. ప్రభుత్వం మరి 10,000 రూపాయలు బ్యాంకుకు ఇస్తుంది.

ఈ ప్రయత్నానికి తోడ్పడి, సహకార బ్యాంకు ఏర్పడేటట్లు చేయమని బ్యాంకు కన్వీనరు శ్రీ డి. వి. రాఘవరెడ్డి విజ్ఞప్తి చేశారు. (స్వ. వి.)

క్రీడారంగం
డ్యూరాండ్ టూర్నమెంటు
ఆంధ్రజట్టు ఎన్నిక

రాజమండ్రి, డిశంబరు 11: ఈ నెల న్యూఢిల్లీలో జరుగనున్న డ్యూరాండ్ టూర్నమెంటులో ఆంధ్ర తరఫున పాల్గొనడానికి ఆంధ్రరాష్ట్ర ఫుట్ బాల్ సంఘం ఈ క్రింది వారిని ఎన్నుకొన్నది.

గుంటూరు అహ్మద్, కర్నూలు. దేవపాలన్, కర్నూలు. దక్షిణామూర్తి, బిట్రగుంట. ఎమస్, కావలి. జబ్బార్, గుంటూరు. శాంతూ, విజయవాడ. పద్మనాభరాజు, విజయవాడ. నాగభేయనరావు, విజయవాడ. మూర్తి, విశాఖపట్టణం. గోవిందర్, విశాఖపట్టణం. అరుల్‌దాస్, రాజమండ్రి. అప్పలరెడ్డి, రాజమండ్రి. చాగంటి, కాకినాడ. దాము, కాకినాడ. వెంకటరమణరావు, వాల్తేరు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫుట్ బాల్ జట్టుకు కాపనిగా ఉన్న వెంకటరమణ ఆంధ్రజట్టుకు కాపన్‌గా ఉంటారు.

స్పోర్ట్ బైస్: గజెట్లు, రాఘులు. బి. యస్. నారాయణరావు, విశాఖపట్టణం, వై. బాలకృష్ణన్, గుంటూరు. వి. సాలమన్‌రాజ్, ఏలూరు. ఆంధ్రజట్టుతో కూడా రాష్ట్ర సంఘ ఉద్యోగులుగా ఢిల్లీ వెళ్ళితారు.

గుడివాడ తంతి తపాలా శాఖోద్యోగుల ఆటలు

గుడివాడ, డిశంబరు 11: క్రిందటి వారం కర్నూలులో జరిగిన తంతి తపాలా శాఖోద్యోగుల ప్రాంతీయ ఆటల పోటీలలో గెలుపొందిన గుడివాడ తంతి తపాలాశాఖోద్యోగులకు స్థానిక తంతి తపాలాశాఖ రిక్రియేషన్ క్లబ్ వారు సన్మానం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు స్థానిక డెప్యూటీ కలెక్టరు శ్రీ సి. రామలింగేశ్వరరావు అధ్యక్షత వహించారు. పలువురు ఉన్నత అధికారులు, ప్రముఖ అనధికారులు వారిని ప్రశంసిస్తూ ప్రసంగించారు. (స్వ. వి.)

ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల ఆటలు

పజ్జకూరు, డిసెంబరు 9: ఆటెం డెమ్యూనికమిటీయా జమాబ్యాంక్ క్రింద అన్ని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులక్రీడోత్సవాలు ఇక్కడ జరిగినవి. దాదాపు 800 మంది బాల బాలికలు ఈ క్రీడోత్సవాలలో పాల్గొన్నారు.

క్రీడోత్సవాల అనంతరం జరిగిన బహిరంగసభకు అనంతపురం విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. ఎస్. రాఘులు పెట్టి అధ్యక్షత వహించారు. జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసరు సహాయోద్యోగి శ్రీ ఎమ్. ఎస్. వెన్నారెడ్డి గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు పంచిపెట్టారు. జిల్లా బోర్డు విద్యాశాఖాధికారి శ్రీ డి. కృష్ణస్వామి నాయుడు, గుత్తిరేంజ పాఠశాలల డెప్యూటి ఇన్‌స్పెక్టరు శ్రీ జి. రామకృష్ణయ్య క్రీడోత్సవాల ప్రాముఖ్యం గురించి ప్రసంగించారు. సెంట్రల్ స్కూలు ప్రధానాధ్యాపకులు శ్రీ కె. మూర్తిశాస్త్రి నారాయణరావు క్రీడోత్సవాలమీద నివేదిక సమర్పించారు.

రాత్రి సెంట్రల్‌స్కూలు విద్యార్థులు 'లవ-కుశ' నాటకము ప్రదర్శించారు.

సంధ్యాలలో చిత్రకళా ప్రదర్శనం

బాపట్ల, డిసెంబరు 12: సంధ్యాల బాలానంద సంఘం తిరుపు ఎప్రిల్ నెలలో చిత్రకళా ప్రదర్శనం జరపడానికి నిశ్చయించినట్లు బాపట్లలోని ప్రభుత్వ వ్యవసాయ కళాశాలాధ్యాపకులు శ్రీ కె. రవీంద్రనాథ్ ప్రకటిస్తున్నారు. చిత్రకారులు తమ చిత్రములను జనవరి ఆఖరివారంలో గా బాలానంద సంఘం (సంధ్యాల) అధ్యక్షులు, శ్రీ గొల్లపూడి సుందరరావు, సెవెన్ లేన్స్ వీధి, అగ్రహారం గుంటూరు-1, చిరునామాకు పంపవలసి ఉన్నది. ప్రవేశరుసుము లేదు. ప్రదర్శనానంతరం చిత్రములు తిరిగి పంపడానికి ఏర్పాటుచేసినట్లు కూడా శ్రీ రవీంద్రనాథ్ తెలియపరుస్తున్నారు. ఉత్తమ చిత్రములకు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది.

ఖమ్మంవద్ద లారీ ప్రమాదం
ముగ్గురి మృతి

ఖమ్మం మెట్టు, డిసెంబరు 12: మహబూబాబాద్ ప్రాంతంనుండి, యిక్కడికి కలప మోసుకొనివస్తున్న ఒకలారీకి, యిక్కడికి సుమారు మూడు ఫర్లాంగుల సమీపంలో, ముసేటి ఆవలి గట్టున నిన్న సంభవించిన ప్రమాదం కారణగా ముగ్గురువ్యక్తులు దుర్మర

ప్రజాస్వామ్యంలో ప్రజల బాధ్యత

మైదుకూరులో నరసింగరావు హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

ప్రొద్దుటూరు, డిసెంబరు 10: "ప్రజలు నేడు, ప్రభుత్వపేరు అన్నది గమనించాలి మనం. పేటి ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలు ప్రభుత్వము కలసి అభివృద్ధి కార్యక్రమాలను సాధించవలసియున్నది. ప్రతిపని ప్రభుత్వమే చేస్తుందని ఆశించేటట్లయితే గతి మూడు సంవత్సరములుగా కమ్యూనిటీ ప్రాజెక్టు క్రింద ప్రజలు ద్రవ్యరూపంలో నేమి, శ్రమదానంగా నేమి చేసిన సహాయమునకుతోడు ప్రభుత్వం ఖర్చుపెట్టిన 59 లక్షలరూపాయలు పెన్నానదిలో వేసినట్లే." అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమన్వయ నిషేధ, రహదారులశాఖ మాత్యులు శ్రీ యం. నరసింగరావు నేటిదినం పుదయము అభివృద్ధి శాఖవారి యాజమాన్యమున మైదుకూరులో జరిగిన బహిరంగసభలో చెప్పారు.

మంత్రివంటి కడపజిల్లా కలెక్టరు జనాబ్ సయ్యద్ అహమద్ రహదార్ల ఛీఫ్ ఇంజనియరు జనాబ్ దురాని కడప రహదార్ల ఇంజనీయర్ జనాబ్ టి. కేశ్. జిల్లా ప్రణాళికోద్యోగి శ్రీ యం. రామసింగ్, బద్వేలు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వి. రామారెడ్డి, జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఆర్. పట్టాభిరామయ్య రావు తదితర అధికార, అనధికార ప్రముఖులు వచ్చారు.

మంత్రివృందం మైదుకూరుకు రాగా, మైదుకూరు అభివృద్ధి ఉద్యోగి జనాబ్ అబ్దుల్ రషీదు, పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ వి. వి. సుబ్బారెడ్డి స్వాగతం ఇచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు కడపజిల్లా కలెక్టరు జనాబ్ సయ్యద్ అహమద్ అధ్యక్షత వహించారు.

మైదుకూరు పంచాయతీ తరపున శ్రీ వి. వి. సుబ్బారెడ్డి వినతిపత్రం సమర్పిస్తూ గ్రామానికి సమీపంలో ఉన్న కాల్వలను త్వరలో మరమ్మతు చేసి వారి యిబ్బందుల తొలగించాలని అభ్యర్థించారు.

శ్రీ కార్మికపోలీసు పార్టీ వినతిపత్రం సమర్పిస్తూ మైదుకూరులో వాడదుకాణాలను నెలకొల్పాలని వ్యవసాయ పంటల ధరలస్థాయి కోతికాలం ముందే నిర్ణయించి పెట్టుబడిదారుల బారినుండి రైతులను రక్షించాలని మైదుకూరులో ప్రభుత్వం తక్షణం గృహ నిర్మాణ సభ కార్మికులకు అమలు పరచాలని అడవిపుల్లయ్యపాయము కల్పించే నిమిత్తము వైద్యశాలను స్థాపించాలని మద్యపాన నిషేధ చట్టం విజయవంతంగా అమలు పరచడానికి ప్రభుత్వం నీతిబోధ ప్రచారము చేయించాలని, రహదారులు కంట్రాక్టర్లు అవినీతి, అక్రమ ఆస్తుల పల్ల ఇబ్బందిపడుతున్నందున ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు.

ఉపాధ్యాయుల సంఘం తరపున ఒక వినతి పత్రం సమర్పిస్తూ వారి పెదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన దర్యాప్తు కొనవలెనని అభ్యర్థించడమైనది.

సభాధ్యక్షత వహించిన జనాబ్ సయ్యద్ అహమద్ ప్రసంగిస్తూ కడప—కర్నూలు ప్రాంతంలో అభివృద్ధికై ప్రభుత్వం 59 లక్షల రూపాయలను మంజూరు చేసినదని, ప్రజలు తమ వాటాను ద్రవ్యరూపంగా శ్రమరూపంగా సహాయపడితే బాగుంటుందని ప్రజలు చూపిన ఉత్సాహాన్ని అభినందించారు.

తదుపరి మంత్రి ప్రసంగిస్తూ ఇలా చెప్పారు:—

"మీరు కాకిచ్చిన పద్మావతి పథకములకు కృతజ్ఞుడను. మీరేమి కోరికలు కోరారు. నేను మాత్రం యీ ప్రాంతానికి కోత్తి. మీపమస్యలు బాగు తెలియవు. తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నాను. కాని, సమస్యలు మాత్రం యీ ప్రాంతానికి పరిమితం కాదు. ప్రతి ప్రాంతానికి సమస్యలు సహజమే. పరిష్కారం చేసుకొన వలసిన బాధ్యత మనదే. ఎవరో వచ్చి మనసమస్యలను పరిష్కరింపరు.

గత మూడు సంవత్సరములుగ కమ్యూనిటీ ప్రాజెక్టు క్రింద 59 లక్షల రూపాయలను ప్రభుత్వం వ్యయము చేసింది. ఇప్పుడు యీ ప్రాంతము కార్మికైక్ చేసిన బాగు క్రింద మార్చేశారు. ఇందుకు గాను సంవత్సరమునకు 80 వేల రూపాయలు మాత్రము కేటాయించారు. ఇంతవరకు జరిగిన కార్యక్రమాలద్వారా ప్రజల ముఖ్యావసరాలు తీర్చడం జరిగినది. ప్రజలలో చైతన్యం గలిగింది. గ్రామాలలో వాయకత్వం యేర్పడినది. సలహా యివ్వడానికి ప్రభుత్వ సిబ్బంది సిద్ధంగా ఉన్నది. కాని యిపుడు మీసమస్యలను పరిష్కరించుకోవడంలో బాధ్యత యెవరిది?

మీ భావి భాగ్యోదయము గ్రామ పెద్దలపై ఆధారపడివున్నది. మీ బాధ్యతను మీరు గుర్తించకపోతే గతిమూడు సంవత్సరాలుగా మీరు చేసిన కృషి, చేసిన సహాయం, ప్రభుత్వం ఖర్చుపెట్టిన 59 లక్షల రూపాయలు పెన్నానదిలో వేసినట్లే. మన అభివృద్ధి కార్యక్రమాలను మనం చేసుకొనకుండే ఎవరు చేస్తారు? మనం యింతవరకు సాధించిన అభివృద్ధి కుంటుపడకుండా దానికి చేయూత నిచ్చినట్లయితే ముందుకు పోగలుగుతాము.

"గ్రామ పాయకులు తమ పనిని చక్కగా నిర్వహించాలి. అభివృద్ధి కార్యక్రమాలకు రాజకీయాలను, పార్టీ తత్వాలను దూరం చేయాలి. అధికారులు అనధికారులు కలసి పనిచేయాలి. వీరుభియలు మధ్య భేదాలు వుండకూడదు. మీరు అధికారులవల్ల పొందగలిగే సహాయ సహకారములు మీరు వారియెడ చూపేటు వెఖరిపై ఆధారపడి ఉంటుంది. ఈ సందర్భంలో అధికారులకొక సలహా. పన్ను సమీపించ వలదన్న వెఖరికి స్వస్తి చెప్పండి. ప్రజలతో కలసి మెలసి పనిచేయండి. దూరంగా ఉంటే గౌరవం సంపాదిస్తారనే రోజులు పోయినవి.

ఈ రోజులలో ప్రభుత్వపు ప్రతిష్ఠను కాపాడాలంటే ప్రజలలో పన్నిహితత్వం పెంపొందింప చేసుకొనవారి ప్రజలే ప్రభుత్వం—ప్రభుత్వమే ప్రజలు.

"మైదుకూరు పంచాయతీ తెలియజేసిన విషయం చీఫ్ యింజనీయరు త్వరలో పనే చక్కబెట్టగలరు.

ఫిర్కా పోలీసుపార్టీ కోరిన గృహ నిర్మాణ పథకము విషయమై ప్రభుత్వం శ్రద్ధవహించుచున్నది. మీరు కోరిన ఆరోగ్య సదుపాయాల విషయం చాక అంగళ్లు విషయంను ఆయా శాఖాధ్యక్షులకు తెలియజేసి తగిన సదుపాయాలను గలుగజేస్తాను.

"సమస్త నిషేధ విషయం జాతు సంబంధించినది. ఇది అతి విచిత్రమైన శాఖగా యేర్పడినది. ఆంధ్ర ప్రాంతములో మద్యనిషేధ చటమును అమలు పరచడం, తెలంగాణా ప్రాంతములో ప్రభుత్వమునకు రాబడి హెచ్చించుటకై కల్లు బారాయి దుకాణములను వేలం వేయు పని బాధ్యత అయి ఉన్నది. ఈ రెంటిని యేలా చూచుకొనేది జాతి సరిగా తెలియకుండా ఉన్నది. మీ ప్రాంతముతో బాటు మా ప్రాంతములో కూడా మద్యనిషేధము అమలు పరచుటకు కొంత కాలము పట్టును. చట్టములో లోపము లేదు. కాని అవరణలో గల లోట్లను తెలుసుకుంటున్నాను. సాంఘిక దురాచారములను అరికట్టుటకు ప్రజలందరు ప్రచారకులుగా వుండాలి. దానికి ప్రభుత్వం ప్రత్యేకముగా ప్రచారకులను నియమించవలసిన అవసరం ఏర్పడడం చాలకోచనీయము. సంఘ సంస్కరణ ప్రభుత్వముతో బాటు ప్రజల బాధ్యత కూడా అయి ఉన్నది. ప్రజలలో దైవభక్తి లేక పోయినా సంఘభయమైనా వుండాలి. ప్రజలు ఏ పార్టీకి చెందిన వారైనా దురాచారములకు విరుద్ధముగా ప్రచారము సాగించాలి. మంచి నాశనరణము కల్పించాలి. లంచాలు యిచ్చేది మనవారే, తీసుకొనేదీ మనవారే. ఈ దురాచార నిర్మూలనకు ప్రయత్నం కొనసాగించాలి. ఇచ్చేవారికి, తీసుకొనేవారికి సంఘములో స్థానంలేకుండా చేయాలి. సంఘములో మర్యాద సహితము లేకుండా చేయాలి. సాంఘికస్థాయి పెంపొందించడానికి యిలా చేయాలి. ఇది గ్రామ పెద్దల బాధ్యత.

"భూదానము తృప్తికరంగా సాగుతున్నదని తెలిసింది. సంతోషం. కాని క్రమదానం మాత్రము చక్కగా జరుగడంలేదని తెలుసుకొనుటకు చింతిస్తున్నాను.

"ప్రత్యేక పరిస్థితులలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్లానింగు కమీషను ద్రవ్య సహాయము చేస్తుంది. రు 10000/-లు మొదలు రు.20000/-లు మించకుండా ప్రభుత్వము కొన్ని పథకములలో అదిమంజూరు చేస్తుంది. ఇందు నిమిత్తము రెండవ పంచవర్ష ప్రణాళికలో 18 కోట్ల రూపాయలు కేటాయించడమైనది. ప్రజలు యీ అవకాశమును వినియోగించుకోవాలి.

"రాజాల పరిపాలనలో వినతిపత్రములకు ప్రాధాన్య ముండేదేమో! కాని ప్రజా ప్రభుత్వములో వాటికి స్థానం లేదు. మీకు కావలసిన పథకములను స్వయం కృషితో సాధించుకోవాలి. ఇదే ప్రజాస్వామ్యం. ప్రజలు ప్రభుత్వం కలసి అభివృద్ధి కార్యక్రమాలను సాధించవలసియున్నది. ప్రతిపని ప్రభుత్వమే చేస్తుందని ఆశించేటట్లయితే గతి మూడు సంవత్సరములుగా కమ్యూనిటీ ప్రాజెక్టు క్రింద ప్రజలు ద్రవ్యరూపంలో నేమి, శ్రమదానంగా నేమి చేసిన సహాయమునకుతోడు ప్రభుత్వం ఖర్చుపెట్టిన 59 లక్షలరూపాయలు పెన్నానదిలో వేసినట్లే." అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమన్వయ నిషేధ, రహదారులశాఖా మాత్యులు శ్రీ యం. నరసింగరావు నేటిదినం పుదయము అభివృద్ధి శాఖవారి యాజమాన్యమున మైదుకూరులో జరిగిన బహిరంగసభలో చెప్పారు.

మంత్రివంటి కడపజిల్లా కలెక్టరు జనాబ్ సయ్యద్ అహమద్ రహదార్ల ఛీఫ్ ఇంజనియరు జనాబ్ దురాని కడప రహదార్ల ఇంజనీయర్ జనాబ్ టి. కేశ్. జిల్లా ప్రణాళికోద్యోగి శ్రీ యం. రామసింగ్, బద్వేలు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వి. రామారెడ్డి, జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఆర్. పట్టాభిరామయ్య రావు తదితర అధికార, అనధికార ప్రముఖులు వచ్చారు.

మంత్రివృందం మైదుకూరుకు రాగా, మైదుకూరు అభివృద్ధి ఉద్యోగి జనాబ్ అబ్దుల్ రషీదు, పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ వి. వి. సుబ్బారెడ్డి స్వాగతం ఇచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు కడపజిల్లా కలెక్టరు జనాబ్ సయ్యద్ అహమద్ అధ్యక్షత వహించారు.

మైదుకూరు పంచాయతీ తరపున శ్రీ వి. వి. సుబ్బారెడ్డి వినతిపత్రం సమర్పిస్తూ గ్రామానికి సమీపంలో ఉన్న కాల్వలను త్వరలో మరమ్మతు చేసి వారి యిబ్బందుల తొలగించాలని అభ్యర్థించారు.

శ్రీ కార్మికపోలీసు పార్టీ వినతిపత్రం సమర్పిస్తూ మైదుకూరులో వాడదుకాణాలను నెలకొల్పాలని వ్యవసాయ పంటల ధరలస్థాయి కోతికాలం ముందే నిర్ణయించి పెట్టుబడిదారుల బారినుండి రైతులను రక్షించాలని మైదుకూరులో ప్రభుత్వం తక్షణం గృహ నిర్మాణ సభ కార్మికులకు అమలు పరచాలని అడవిపుల్లయ్యపాయము కల్పించే నిమిత్తము వైద్యశాలను స్థాపించాలని మద్యపాన నిషేధ చట్టం విజయవంతంగా అమలు పరచడానికి ప్రభుత్వం నీతిబోధ ప్రచారము చేయించాలని, రహదారులు కంట్రాక్టర్లు అవినీతి, అక్రమ ఆస్తుల పల్ల ఇబ్బందిపడుతున్నందున ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు.

ఉపాధ్యాయుల సంఘం తరపున ఒక వినతి పత్రం సమర్పిస్తూ వారి పెదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన దర్యాప్తు కొనవలెనని అభ్యర్థించడమైనది.

సభాధ్యక్షత వహించిన జనాబ్ సయ్యద్ అహమద్ ప్రసంగిస్తూ కడప—కర్నూలు ప్రాంతంలో అభివృద్ధికై ప్రభుత్వం 59 లక్షల రూపాయలను మంజూరు చేసినదని, ప్రజలు తమ వాటాను ద్రవ్యరూపంగా శ్రమరూపంగా సహాయపడితే బాగుంటుందని ప్రజలు చూపిన ఉత్సాహాన్ని అభినందించారు.

తదుపరి మంత్రి ప్రసంగిస్తూ ఇలా చెప్పారు:—

"మీరు కాకిచ్చిన పద్మావతి పథకములకు కృతజ్ఞుడను. మీరేమి కోరికలు కోరారు. నేను మాత్రం యీ ప్రాంతానికి కోత్తి. మీపమస్యలు బాగు తెలియవు. తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నాను. కాని, సమస్యలు మాత్రం యీ ప్రాంతానికి పరిమితం కాదు. ప్రతి ప్రాంతానికి సమస్యలు సహజమే. పరిష్కారం చేసుకొన వలసిన బాధ్యత మనదే. ఎవరో వచ్చి మనసమస్యలను పరిష్కరింపరు.

గత మూడు సంవత్సరములుగ కమ్యూనిటీ ప్రాజెక్టు క్రింద 59 లక్షల రూపాయలను ప్రభుత్వం వ్యయము చేసింది. ఇప్పుడు యీ ప్రాంతము కార్మికైక్ చేసిన బాగు క్రింద మార్చేశారు. ఇందుకు గాను సంవత్సరమునకు 80 వేల రూపాయలు మాత్రము కేటాయించారు. ఇంతవరకు జరిగిన కార్యక్రమాలద్వారా ప్రజల ముఖ్యావసరాలు తీర్చడం జరిగినది. ప్రజలలో చైతన్యం గలిగింది. గ్రామాలలో వాయకత్వం యేర్పడినది. సలహా యివ్వడానికి ప్రభుత్వ సిబ్బంది సిద్ధంగా ఉన్నది. కాని యిపుడు మీసమస్యలను పరిష్కరించుకోవడంలో బాధ్యత యెవరిది?

మీ భావి భాగ్యోదయము గ్రామ పెద్దలపై ఆధారపడివున్నది. మీ బాధ్యతను మీరు గుర్తించకపోతే గతిమూడు సంవత్సరాలుగా మీరు చేసిన కృషి, చేసిన సహాయం, ప్రభుత్వం ఖర్చుపెట్టిన 59 లక్షల రూపాయలు పెన్నానదిలో వేసినట్లే. మన అభివృద్ధి కార్యక్రమాలను మనం చేసుకొనకుండే ఎవరు చేస్తారు? మనం యింతవరకు సాధించిన అభివృద్ధి కుంటుపడకుండా దానికి చేయూత నిచ్చినట్లయితే ముందుకు పోగలుగుతాము.

"గ్రామ పాయకులు తమ పనిని చక్కగా నిర్వహించాలి. అభివృద్ధి కార్యక్రమాలకు రాజకీయాలను, పార్టీ తత్వాలను దూరం చేయాలి. అధికారులు అనధికారులు కలసి పనిచేయాలి. వీరుభియలు మధ్య భేదాలు వుండకూడదు. మీరు అధికారులవల్ల పొందగలిగే సహాయ సహకారములు మీరు వారియెడ చూపేటు వెఖరిపై ఆధారపడి ఉంటుంది. ఈ సందర్భంలో అధికారులకొక సలహా. పన్ను సమీపించ వలదన్న వెఖరికి స్వస్తి చెప్పండి. ప్రజలతో కలసి మెలసి పనిచేయండి. దూరంగా ఉంటే గౌరవం సంపాదిస్తారనే రోజులు పోయినవి.

స్వామి జ్ఞానానంద పష్టీపూర్తి

గొరగనమూడి, డిశంబరు 6: శ్రీమత్ పరమ పూజ్య పాద డాక్టర్ స్వామి జ్ఞానానంద (ఆంధ్ర విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్రాధ్యాపకులు) షష్టిపూర్తి మహోత్సవము పశ్చిమ గోదావరిజిల్లా భీమవరం తాలూకా గొరగనమూడి గ్రామంలో ఈనెల 8వ తేదీని జరిగింది.

సాలుకు తలకు ఒక రూపాయి

ప్రభుత్వానికి అప్పుగా ఇమ్మని అభ్యర్థన

ఆలమూరు, డిసెం 10: రాష్ట్రంలో అందరు సాలుకు తలకు ఒకరూపాయి ప్రభుత్వానికి అప్పుగా ఇస్తే, అవసరంగా లభించే మూడుకోట్ల అరవైలక్షల రూపాయిలతో అనేక అభివృద్ధి ప్రణాళికలు అమలుపరచవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖామంత్రి శ్రీ కళా వెంకటరావు నేడు ఇక్కడ చెప్పారు.

శ్రీ వెంకటరావు చేటి ఉదయం ఇక్కడి మార్కెట్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు రాష్ట్ర ఆర్థిక సంస్థ అధ్యక్షులు శ్రీ బిక్కిన వెంకటరత్నం అధ్యక్షత వహించారు. ఆలమూరు పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ ఉప్లేర్ల లక్ష్మీనారాయణగారు శ్రీ వెంకటరావుకు స్వాగతపత్రం సమర్పించారు.

శ్రీ రిశేషులు అయిన శ్రీ నరసింహదేవర సత్యనారాయణ గారి స్మృతి చిహ్నంగా ఆలమూరులో వారి విగ్రహం ప్రతిష్ఠించడానికి పంచాయతీ బోర్డు అయిదువందల రూపాయలు ఖర్చు చేయ తీర్మానించినదని, అందుకు త్వరలో ప్రభుత్వంచే అనుమతి ఇప్పించుమని శ్రీ వెంకటరావును స్వాగత పత్రంలో కోరారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాకినాడ నియోజక వర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేయడానికి శ్రీ మొసలికంటి తిరుమలరావును నియమించ వలసినదని కూడా సూచించారు. స్థానిక సహకార బ్యాంకు, భూమి తనఖా బ్యాంకుల తరపునకూడా ఆర్థిక మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు.

స్వాగత పత్రాలకు సమాధానం ఇస్తూ శ్రీ వెంకటరావు మొదట శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారికి జోహారులు సమర్పించారు. జనాభా పెరుగుదల ఒకటే దేశానికి ఒక క్లిష్ట సమస్యగా తయారు అయినదని ఆయన అన్నారు. "రాష్ట్రానికి రాబడికి మించిన ఖర్చు ఉన్నది. ఖర్చుకు ఆదాయం సరిపోక కొత్త పన్నులు విధిస్తే ప్రజలు ప్రభుత్వాన్ని విమర్శిస్తారు" అని చెబుతూ, ఆర్థిక పరిస్థితిని ప్రజలు అందరు అర్థం చేసుకోవాలని శ్రీ వెంకటరావు అభ్యర్థించారు.

బహిరంగ సభ తరువాత శ్రీ శ్యామసుందరారావు గారి (కాకినాడ) వ్యాయామ ప్రదర్శనం జరిగినది.

(స్వ. వి.)

పాకిస్తాన్ ప్రధాని ప్రసంగం

ఆంధ్ర ముస్లింల విమర్శ

తెనాలి, డిసెంబరు 10: పాకిస్తాన్ ప్రధాని సురావర్దీ ఇటీవల లాహోరులో మాట్లాడుతూ భారతదేశంలోని ముస్లిం మతస్తులంతా తమ దేశానికి చెందిన ప్రజలేనని వారిని రక్షించే బాధ్యత తమదేనని అన్నందుకు ఆక్షేపణ తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ జమాయత్ ఉల్ ఉలేమా సంఘ సభ్యులు ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

దేశవిభజన జరిగినతరువాత భారత దేశంలోని ముస్లింలకు ఇదే మాతృభూమి అనీ, దీనికి కీడు తలపెట్టేవారు ఆఖరికి ముస్లింలైనా తాము సహించబడమనీ ఈ సమావేశం పిల్లడించింది.

ముస్లింలందరూ కాంగ్రెసుసంస్థలో చేరి దానిని బలపరచాలని సమావేశం విజ్ఞప్తిచేసింది.

వేసే బాధ్యత మీదే. నిర్వహించే బాధ్యత మీదే. ప్రభుత్వము సహాయ సహకారములను మీకెల్లప్పుడు అందజేయగలదు."

శాసనసభ్యుడు శ్రీ వి. రామారెడ్డి, కూడా ప్రసంగించారు. జిల్లా ప్లానింగు ఆఫీసరు శ్రీ యం. రామసింగ్ వందన సమర్పణ చేశారు.

తదుపరి అభివృద్ధి శాఖవారి యాజమాన్యమున నృత్యమయేర్పాటుచేశారు. గౌరవార్థము అల్పాహార విందుచేశారు.

ఆయుర్వేద వైద్యం కుటీర పరిశ్రమ

సికిందరాబాదు సభలో వివరణ

హైదరాబాదు, డిసెంబరు 12: "ఆయుర్వేదవైద్యం కుటీర పరిశ్రమగా ఉండేది. కనుక ఈ సంస్థకు ఆయుర్వేద కుటీరం అని పేరు పెట్టినందుకు అభినందిస్తున్నాను" అని సికిందరాబాదులో "దంత్రా ఆయుర్వేద కుటీరాని కి" నిన్న ప్రారంభోత్సవం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రధానాధ్యాపకుడు డాక్టరు ఎమ్. మల్లికార్జునరావు అన్నారు. సహకార పద్ధతులలో ఈ ఔషధాలను ఏర్పాటు చేశారు. సభకు సికిందరాబాదు పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ సత్యనారాయణగుప్త అధ్యక్షత వహించారు.

ప్రారంభోత్సవం చేస్తూ డాక్టరు మల్లికార్జునరావు ఇట్లా అన్నారు: "ఆయుర్వేదవైద్యం ప్రాశస్త్యం ఇంకా గ్రంథాలలోనే ఉండిపోయింది. ఆయుర్వేదవైద్యం విషయమై ఇప్పుడిప్పుడే శ్రద్ధ వహించ వారంభించి, ఈ వైద్యంలోని ప్రశస్తనీయమైన పద్ధతులను ప్రజలకు ఉపయోగపడేటు చేయడానికి అనుసరించదగు పద్ధతులను సూచించేందుకు నిపుణుల సంఘాన్ని నియమించింది".

అటు తరువాత ఆయుర్వేద వైద్యం ప్రాశస్త్యాన్ని వివరించి అతికాలంలోనే దేశంలోని వైద్య విధానాలలో ఆయుర్వేదం సముచితస్థానం పొందగలదన్నారు. పాశ్చాత్యులు తమ వైద్య వస్తు గుణదీపికలలో ఆయుర్వేద ప్రక్రియ నుంచి కొన్ని అంశాలను కలుపుకున్నారు. మీ సంస్థ దిన దినాభివృద్ధి పొందుగాక!"

శ్రీ సత్యనారాయణ గుప్త ఇట్లా అన్నారు: "దక్కగా పనిచేసే ఉపయోగకరమైన అనేక ఔషధులు ఇంతవరకూ లోకంప్రిస్క్రిప్షన్లో రాకుండా పడి ఉన్నాయి. సమర్థులైన అనేక మంది ఆయుర్వేద వైద్యులు ఇంకా తెంచాటునే ఉండిపోయారు. వీరందరినీ 'కనిపెట్టి' వెలుగులోకి తీసుకువస్తే ప్రజలకు చాలా మేలు జరుగుతుంది. పేదవారికి చవకగా వైద్యం లభించే అవకాశం ఎర్పడుతుంది. మీ సంస్థకు కావలసిన సహకారం, ప్రోత్సాహం ఇస్తామని పురపాలక సంఘం తరపున హామీ ఇస్తున్నాను."

ఇతరులకు కూడా ఉపయోగ పడడానికి వీలుగా ఏయే వ్యాధులను ఏయే మందులతో జయం చేసినది వివరంగా బాపి ఉంచ వలసిందని కూడా సదరు వైద్యులకు హైదరాబాదు ఆయుర్వేద కళాశాల డాక్టరు శ్రీ శంకరశాస్త్రి సలహా చెప్పారు.

ఈ సంస్థను డాక్టరు ఎస్. ఎస్. హారి ఏర్పాటు చేయించారు. పేదవారికి అవసరమైన వైద్య సహాయం చేయడమే ఈ సంస్థ ఉద్దేశం అని ఆయన వివరించారు. అందుకు తగు తరువాత తన సహచరులూ కాయ శిక్షులూ కృషి చేస్తామని చెప్పారు. తన సహచరులు శ్రీ ఎ. పూర్ణచంద్రరావును, శ్రీ ఎస్. వి. ఆర్. కర్మనూ సభికులకు ఆయన పరిచయం చేశారు. వారిద్దరూ వైద్య వృత్తిలో శిక్షణ పొందిన వారేనని కూడా డాక్టరు హారి చెప్పారు.

అభివృద్ధి కార్యక్రమాలు

ఆహార ఉత్పత్తికి ప్రాముఖ్యం

హైదరాబాదు, డిసెంబరు 12:— సమాజాభివృద్ధి కార్యక్రమాలు, జాతీయాభివృద్ధి కార్యక్రమాలూ అమలు జరిగే ప్రాంతాలలో ఆహారధాన్యాలను ఇప్పటికంటే ఎక్కువగా పండించడానికి వినియోగపడే పద్ధతులను పరిశీలించేందుకు భారత ప్రభుత్వ ప్రతినిధులూ, రాష్ట్రప్రభుత్వాల అభివృద్ధి శాఖ కమీషనరూ, ప్రణాళికా శాఖ కార్యదర్శుల సమావేశం సమాజాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే అధ్యక్షతన ఢిల్లీలో జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి చెప్పారు.

జాతీయాభివృద్ధి మండలి నిర్ణయం ప్రకారం ఆహారధాన్యాల ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి కాయశిక్షులు కృషి చెయ్యాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది.

మలక్‌పేటలో ఉద్యోగులకు ఇళ్ళు

మలక్‌పేటలో చిన్న ఉద్యోగుల కోసం నివాసగృహాలను నిర్మించాలని తుది నిర్ణయం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి చెప్పారు.

ఈ పథకం ప్రకారం సుమారు 750 ఇళ్ళు నిర్మిస్తారు. ఇందుకు సంబంధించిన వివరాలను పబ్లిక్ వర్క్సు శాఖ తయారుచేస్తున్నది. మలక్‌పేటనుంచి ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలన్నింటికీ సులభంగా వెళ్ళవచ్చు కనుక ప్రభుత్వోద్యోగులకోసం నివాస గృహాలను నిర్మించేందుకు అది తగినచోటని నిర్ణయించారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కాపన సభ్యుల వసతిగృహం నిర్మించేందుకు అవసరమైన అంచనాలు కూడా తయారవుతున్నాయి.

కాంగ్రెసుకు విజయం తథ్యం

తెలంగాణా ఎన్నికలలో

హైదరాబాదు, డిశం 18: తెలంగాణా ప్రాంతంనుంచి కాపనసభకు జరుగనున్న ఎన్నికలలో కాంగ్రెసు ఘన విజయాలు సాధించగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తమ ఆశాభావం వెలిబుచ్చారు. మహిళా ఎన్నిక ప్రచారక శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తూ స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత కాంగ్రెసు సాధించిన ఘన కార్యాలు, విజయాలు ఇందుకు సహాయకారి కాగలవని తెలిపారు. పరిశీలనమంత్రి శ్రీ పబ్బారి బసవరాజు అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రారంభం చేస్తూ యిలా అన్నారు: "తన విజయం సాధించడానికి ముందు కావలసింది కాంగ్రెసు వాదులలో పూర్తి ఐక్యత. ఆంధ్రలో 1952 లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు వోడిపోవడానికి కారణం కాంగ్రెసులో ఏర్పడిన కలతలే. అయితే 1955 లో జరిగిన ఎన్నికల సందర్భంలో ఏకీభావంతో పనిచేసి సందున విజయం లభించింది."

"కమ్యూనిస్టులు మినహాయిస్తే కాంగ్రెసుకు బలమైన ప్రతిపక్షం లేదు. ఇప్పుడు కమ్యూనిస్టులకు కూడా బలం తగ్గింది. వారి తిప్పలకల్ల నేమి, రష్యా వాయకులు భారతదేశ కృషికి అర్పిస్తున్న జోహార్ల వల్ల నేమి, వారికి ప్రజలలో పలుకుబడి సన్నగిల్లింది. పోపలిస్టులు రెండుగా చీలిపోయారు. కాంగ్రెసుపక్షం సోషలిస్టు వ్యవస్థను ఆమోదించడంతో అతివాద శక్తులు బలహీనమైనాయి. కనుక యీ సారి కాంగ్రెసు నూటికినూరు పాళ్లు విజయం సాధించగలదు. మతాతత్వాలు, వ్యక్తిగత విభేదాలు విస్మరించి కాంగ్రెసు వాదులంతా ఏకంగావాలి. మహిళలు ఇందుకు తగిన ప్రచారం చేయగలరు."

"కార్యకర్తలు జీవాభివృద్ధి కార్యక్రమాన్ని సమీక్షించుకోవాలి. ఓటరు వద్దకు వెళ్ళడంలో సిగ్గుపడాల్సిన అవసరం లేదు."

ఈ శిబిరంలో 100 మంది మూడు వారలపాటు శిక్షణ పొందుతారు.

మంత్రుల కార్యక్రమం

హైదరాబాదు, డిసెంబరు 18: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 14వ ఇక్కడినుంచి బయలుదేరి 15వ తేదీనాడు వెళ్తారు. అక్కడినుంచి గుంటూరు వెళ్లి రోటరీ క్లబ్ సమావేశంలో పాల్గొంటారు. కాంగ్రెసు కార్యకర్తల సమావేశం, బహిరంగ సభలలో ప్రసంగించి 16వ ఇక్కడికి తిరిగి వస్తారు.

సహకారశాఖ మంత్రి శ్రీ సంజీవయ్య ఈ నెల 22వ మహబూబాబాదుకు వెళ్తారు. అదే రోజురాత్రి ఇక్కడికి తిరిగివస్తారు.

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంఘం

హైదరాబాదు, డిశం 13: కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంఘం ఫిబ్రవరిలో ఇక్కడికి వస్తుంది. ఈ సంఘానికి శ్రీ కె. సంతానం అధ్యక్షుడు. నాలుగు రోజులు ఇక్కడ మకాం చేసి, అధికార, అనధికారులతోనూ వాణిజ్య సంస్థల ప్రతినిధులతోనూ సమావేశములు జరుపుతుంది.

హిందీ ప్రచారక్ విద్యాలయం

హైదరాబాదు, డిసెంబరు 12: దక్షిణ భారతంలోని నాలుగు రాష్ట్రాలకూ చెందిన హిందీ అధ్యాపకులకు శిక్షణ ఇచ్చేందుకు దక్షిణ భారత్ హిందీ ప్రచారసభ ఇక్కడ హిందీ ప్రచారక్ విద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నది. ఈనెల 18వ విద్యాలయానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

పారిస్, డిశం 13: పార్ భూభాగాన్ని గూర్చి పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సులు చేసుకున్న ఒప్పందాన్ని ఫ్రెంచి 354-225 ఓట్లతో నేడు ఆమోదించింది.

మోటారుకార్ల చట్టం సవరణ

న్యూఢిల్లీ, డిశంబరు 13: మోటారు కార్ల చట్ట (1939) సవరణకు ఏర్పాటైన బిల్లును రాజ్యసభ ఎలాంటి మార్పు లేకుండా ఆమోదించింది. ఈబిల్లు ఇది వరకే లోక్‌సభ ఆమోదంపొందింది.

ఈచట్టం అమల్లో ఉన్నందున 15 సంవత్సరాల అనుభవంలో పొడగట్టిన దోషములను తొలగించటంతో పాట

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖ సం॥ మార్గశిర శు॥ ద్వాదశి 1956 సం॥ డిశంబరు 15 శనివారం శు॥ ద్వాదశి 7-17 క్రమోదశి రా 5-38 భరణి12 14 వర్జ్యం28-39 ల రా1.10కు. శు॥ చతుర్థశి డిశంబరు 16 ఆదివారం ఆ॥ చతుర్థశి రా 8-22 కృత్తిక 11-5 వర్జ్యం రా 1-56 ల 8-25 కు.

ఆంధ్రపత్రిక

ఒడలే యవి యొడరించిన
పతకర సుప్రియము తన పుసంబున కగు బ
హౌరుంబున నవసేయునునికి
పరాయణము తరమదర్శ పతములెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖ సం॥ మార్గశిర శు॥ ద్వాదశి

శనివారం

హంగరీ సమస్య

హంగరీ సంక్షోభంలో 32000 మంది హతులైనట్లు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రకటించారు. ప్రస్తుతం పెద్ద ఎత్తున పోరాటం సాగకపోయినా విద్యార్థులు, కార్మికులు 'సహకార నిరాకరణ' ఉద్యమాన్ని సాగిస్తున్నట్లు కూడా ప్రధానమంత్రి వెల్లడించారు. ఎవరో కొద్దిమంది రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకొనడానికి సాగిస్తున్న పోరాటం కాదని, సంపూర్ణ స్వాతంత్ర్యంకొరకు ప్రజలు సాగిస్తున్న జాతీయోద్యమం అని హంగరీ పరిస్థితిని శ్రీ నెహ్రూ వర్ణించారు. హంగరీ రాజధానీ నగరాన్ని చూస్తే అక్కడ సంకులసమరం జరిగిందనే అభిప్రాయం కలుగుతుందని రాయబారి శ్రీ కె. పి. యస్. మీనన్ తెలిపినట్లు ప్రధానమంత్రి వెల్లడించారు. హంగరీ పరిస్థితులపై శ్రీ కె. పి. యస్. మీనన్ పంపిన నివేదికాంశాల్లో ముఖ్యమైన వాటిని శ్రీ నెహ్రూ తెలియజేశారు. హంగరీ పరిస్థితిపై పూర్తి వివరాలు ఇప్పటికీ తెలియరావడంలేదు. తరచు హంగరీతో బయటి ప్రపంచానికి సంబంధం లేకుండా పోతున్నది. ఇంతవరకూ వెల్లడి అయిన వివరాలవల్ల ఇరవై సంవత్సరాలక్రితం స్పెయిన్‌లోనూ అయిదారు సంవత్సరాల క్రితంవరకు చైనాలోను సాగిన అంతర్యుద్ధాలవలెనే ప్రస్తుతం హంగరీలో అంతర్యుద్ధం ప్రజ్వరిల్లినట్లు స్పష్టమౌతున్నది. ఆ రెండు దేశాల్లోవలెనే ప్రస్తుతం హంగరీలోనూ ఇతర దేశాల ప్రమేయం, ప్రోత్సాహం వున్నట్లు స్పష్టమైనది. ఒక్క సోవియట్ రష్యా మాత్రం ఈ సంక్షోభంలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నది. ఈ సంక్షోభానికి రష్యా ప్రధాన బాధ్యత వహింపవలసి వుంటుంది. స్పెయిన్ అంతర్యుద్ధంలో అప్పటి జర్మనీ, ఇటలీలు ఏ పాత్ర వహించినవో ఇప్పుడు హంగరీ అంతర్యుద్ధంలో రష్యా అదే భూమికను నిర్వహిస్తున్నదనడం నిర్వివాదాంశం. చైనా అంతర్యుద్ధంలో అమెరికాకూడా ఇదే పాత్రను నిర్వహించినది. హంగరీలో సాగుతున్నది విద్రోహం అని, ఈ విద్రోహాన్ని ఇతర దేశాలు ప్రోత్సహిస్తున్నవని రష్యా ఎంత వాదించినా ప్రయోజనంలేదు.

ప్రజాస్వామిక పద్ధతులలో ప్రభుత్వాన్ని మార్చే అవకాశం "ప్రజల ప్రజాస్వామిక" దేశాల్లో లేదు. "ఎన్నికలు" అంటూ జరుగవచ్చును. కాని ఆ ఎన్నికలు ప్రజాస్వామిక దేశాల్లో జరిగినట్లు జరుగవు. కనుకనే హంగరీ ప్రజలు యథార్థమైన ప్రజాప్రభుత్వాన్ని స్థాపించుకొనడానికి "సహకార నిరాకరణ" ఉద్యమాన్ని ప్రారంభించారు. సైనిక దళాలు ప్రజల ఉద్యమాన్ని అణచలేవని, తాత్కాలికంగా కొన్ని విజయాలను సాధించినా ప్రజల స్వాతంత్ర్యేచ్ఛను నిర్మూలింపలేవని చరిత్ర స్పష్టంచేసినది. ఇది రష్యాకుకూడా అనుభవమే. రష్యాలో బోల్షివిక్ విప్లవానంతరం పశ్చిమ రాజ్యాలు 'బోల్షివిక్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి సైనిక చర్యలను సాగించినా ప్రజల సహకారం, సహాయం లభించినందువల్ల ప్రభుత్వం స్థిరపడిపోయినది. హంగరీలో ఇందుకు భిన్నంగా జరుగుతుందని రష్యా నాయకులు ఆశించడానికి ఆధారాలు లేవు.

హంగరీలో ప్రస్తుతం భారీ ఎత్తున సంఘర్షణలు జరుగకపోవచ్చును. సోవియట్ సేనలు తాత్కాలికంగా విజయాన్ని సాధించి యుండవచ్చును. కాని ప్రజలు ప్రభుత్వంతో సహకరించడం లేదు. సహకార నిరాకరణ ఉద్యమం ఏవో కొన్ని పట్నాలకు మాత్రమే పరిమితమైలేదు. ఈవిప్లవం దేశాన్ని అంతా ఆవహించినట్లు శ్రీ మీనన్ నివేదికవల్ల స్పష్టమౌతున్నది. ఈ పరిస్థితులలో ఐక్యరాజ్య సమితి హంగరీ ప్రజలకు చేయగల్గిన సహాయం ఏమిటి అన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వడం ఏ దేశానికీ అంత సులభంగాదు. హంగరీనుంచి రష్యాసేనలు పూర్తిగా వైదొలగేటట్లు ఐక్యరాజ్య సమితి చేయగలిగినప్పుడే హంగరీ ప్రజలు స్వతంత్రులు కాగలరు. రష్యా హంగరీపై దురాక్రమణ జరిపిందని తీర్మానించడంవల్ల సమితి సోవియట్ సేనల ఉపసంహరణను సాధించలేదు. ఈజిప్టుపై బ్రిటన్ ఫ్రాన్సులు దురాక్రమణ జరిపినా సమితి బ్రిటన్, ఫ్రాన్సులను దురాక్రమణదారులుగా ప్రకటించలేదు. బ్రిటన్. ఫ్రాన్సు, ఇజ్రేల్‌లు ఈజిప్టుపై దురాక్రమణ చేసినట్లు ప్రకటించడం సులభమే. కాని అందువల్ల అసలు సమస్య పరిష్కారంకాదు. ప్రధాన మంత్రి రాజ్య సభలో ప్రకటించినట్లు దురాక్రమణదారులను పేర్కొనడంతో సమితి బాధ్యత తీరదు. దురాక్రమణను అంతమొందించడానికి అవసరమైన చర్యలను క్రమంగా తీసుకొనవలసి వుంటుంది. వీటి పర్యవసానం యుద్ధమే.

హంగరీ సమస్యా పరిష్కారానికి సోవియట్ సేనల ఉపసంహరణ ముఖ్యం. ఆ ఉపసంహరణను సాధించడానికిగల మార్గాల అన్వేషణ సమితి ప్రధాన కర్తవ్యం. అందుకే భారత ప్రతినిధివర్గం సమితి కార్యదర్శి మాస్కో వెళ్ళి సోవియట్ నాయకులతో సంప్రతించాలని సూచించారు. రష్యాను "దురాక్రమణదారు"గా పేర్కొన్నతరువాత ఇలాంటి సంప్రతింపులు ప్రయోజనకరంగాదు. కనుకనే భారత ప్రభుత్వం ఇరవై దేశాల తీర్మానాన్ని పూర్తిగా ఆమోదింపలేకపోయినది. సమితి కార్యదర్శి సోవియట్ నాయకులతో సంప్రదించడంవల్ల హంగరీనుంచి సోవియట్ సేనల ఉపసంహరణకు ప్రాతిపదిక ఏర్పడవచ్చును. ఈ సంప్రతింపుల పర్యవసానం తేలేవరకూ సమితిగాని, పశ్చిమ రాజ్యాలుగాని పరిస్థితులు ఇంకా విషమించే చర్యలను తీసుకొనకుండా వుండడం అవసరం.

నేటి సెకండరీ విద్యా విధానం

ప్రభుత్వపు లాభ నష్టాల బేరీజుపద్ధతి: ఉపాధ్యాయుల, తల్లితండ్రుల నిర్లిప్తత: విద్యార్థుల అశ్రద్ధ

'రాహిణేయ'

'నా నాటికీ పాఠశాలలలోని విద్యా ప్రమాణాలు దిగజారిపోవడానికి కారణాలేమిటి?' అనే ప్రశ్న నేటి విద్యావేత్తలనూ, నాయకులనూ, కలవరపెడుతున్నది. ఈ ప్రశ్నకు సమాధానం చెబుతడానికీ, విద్యావిధానం సంస్కరించడానికీ, కేంద్రప్రభుత్వం కొద్దికాలం క్రిందట శ్రీ లక్ష్మణస్వామిముదలియారు అధ్యక్షతక్రింద ఒక సంఘాన్ని నియమించారు. ఆ సంఘం తమ నివేదిక యొక్క తొలి పుటలలోనే "ఉపాధ్యాయుల వేతనాలను హెచ్చు చేయనిదె విద్యారంగంలో ఏ సంస్కరణ ప్రవేశపెట్టినా సత్ఫలితం కలుగదు" అన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. "డబ్బు ఖర్చులేని ఏ సంస్కరణనైనా, ఎలాటి గొప్ప మార్పునైనా" ప్రవేశపెటడానికి కేంద్ర ప్రభుత్వం, ఆంధ్ర ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉన్నారు. ఉదాహరణకి-శనివారంనాడుకూడా పాఠశాలలు పనిచేయాలి అని ఆంధ్ర ప్రభుత్వం అభ్యుదయకరమైన మార్పును అమాంతంగా ప్రవేశపెట్టారు. కానీ ఉపాధ్యాయుల జీతాలను హెచ్చు చేయవలసిందని ఎందరు అనుభవజ్ఞులు సలహానిచ్చినా బుటదాఖలు చేశారు. కారణమేమిటి? విద్యాశాఖవలన ప్రభుత్వానికి ఆదాయంకంటే వ్యయం ఎక్కువ. అందుచేత లాభపాటిలేని ఈ శాఖ పూర్తిగా చెడిపోయినా వారికేమీ ఫరవాలేదు. అంతేకాక మీదు మిక్కిలి ప్రభుత్వ వేతనాభివృద్ధి పరిశీలనకారం జీతాలిస్తున్న స్థానిక సంస్థలు అధికంగా జీతాలివ్వగూడదని ఆంధ్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వుకూడా జారీ చేశారు.

దీని దుష్ఫలితం భావితరాలమీద

ప్రభుత్వం (రాష్ట్రాలు), కేంద్రయూ విద్యాశాఖయందు అశ్రద్ధవహిస్తున్నారు. ఈఅశ్రద్ధఅనేది ఇంచుమించు స్వాతంత్ర్యం వచ్చిననాటినుండీ ప్రారంభిమైంది. తక్కిన శాఖలకీ,విద్యాశాఖకీ ఒక్క ప్రధానమైన భేదం ఉన్నది. విద్యాశాఖలో మంచి మార్పు వచ్చినా, చెడ్డమార్పు వచ్చినా ఫలితం వెంటనే కన్పించదు. ఇతరశాఖలలో ఏమార్పు ప్రవేశపెట్టినా సత్ఫలితం కలుగుతుంది. ఉదాహరణకి ఆర్థికశాఖ పన్నులు హెచ్చిందంగానే వెంటనే ఆదాయంలో అభివృద్ధి కనబడుతుంది. విద్యాశాఖలో విద్యాప్రమాణాలు అభివృద్ధిచేయడానికి ఒకనూతన పథకం ప్రవేశపెట్టినట్లయితే, కనీసం ఏడు సంవత్సరాలైనాపోతేగాని దానిఫలితం కన్పించదు. ఆలాగే, విద్యాశాఖయందు ప్రభుత్వం వహిస్తున్న అశ్రద్ధకు ఫలితం ప్రస్తుతానికి బాగానన్నింటికన్నా చెప్పుచున్నది. దీనిఫలితం వచ్చేతరంవారి మీద బాగాకన్పిస్తుంది. ఉపాధ్యాయులనూ, పాఠశాలలనూ, విద్యార్థులనూ, ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నది. దేశంలో ఇకముందు విద్యాప్రమాణాలు, చాలావరకు దిగజారిపోయి అధ్వాన్నంగా తయారుకొనగల సూచనలు కన్పిస్తున్నవి. పౌరులలో బుద్ధి ఖర్శత, నైతికప్రవర్తన, నానాటికీ క్షీణిస్తున్నవి. క్రమశిక్షణలోపిస్తున్నది. నేటివిద్యార్థులే రేపు శాసనసభ్యులూ, మంత్రులూ, ఉన్నతాధికారులూ కాగలరు. కృశించిపోయిన మేధాసంపత్తితో, సంకుచిత స్వభావంతో పరిపాలనా కలాపాన్ని సాగిస్తారు.

కేంద్రప్రభుత్వ వైఖరి

ఈ సంగతులేమన కేంద్ర విద్యాశాఖా మంత్రికి తెలియకపోదు. తెలిసియుండికూడా, ఉపేక్షచేయడంలో అర్థంలేదు. మనకు స్వాతంత్ర్యం వచ్చిననాటినుండీ, విద్యాశాఖా మంత్రిత్వం కేంద్రంలో ఒక్కరే నిర్వహిస్తున్నారు. తక్కిన శాఖల మంత్రులు ఒక విషయంలో కాకపోతే మరొక విషయంలోనైనా మెరుగని పిస్తున్నారు. కానీ విద్యాశాఖామాత్యులు నానాటికీ పరిస్థితులను అధ్వాన్నంగా చేస్తున్నారు. ఏతోపాధ్యాయ పాఠశాలల క్రింద కొన్నికోట్లు వ్యయం చేశారు. పోనీ విద్యాభివృద్ధి ఏమైనా జరుగుతున్నదా అంటే ఏమీలేదు. ఈ ధనాన్ని ఉపాధ్యాయుల జీతాల పెంపుకొనికి వినియోగిస్తే ఎంతో బాగుండేది.

ఎవరు బాధ్యులు

జిలా విద్యాశాఖాధికారులు: స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో విద్యాభివృద్ధి జరుగకపోయినా, పాఠశాలల సంఖ్యలో మాత్రం కొప్ప అభివృద్ధి కన్పిస్తున్నది. పూర్వంకంటే ఉన్నతి పాఠశాలల సంఖ్య వాలుగైదు రెట్లుపెరిగింది. కురూరు ఐదు ఉన్నత పాఠశాలలను తనిఖీ చేస్తూ ఉండే జిల్లా విద్యాశాఖాధికారి ఇప్పుడు కురూరు 50 ఉన్నతి పాఠశాలలను తనిఖీచేయవలసి వస్తున్నది. పూర్వం పాఠశాలలోని ప్రతి తరగతికీ వెళ్ళి, ప్రతి ఉపాధ్యాయుని పనినీ సవివరంగా తనిఖీచేసే జిల్లా విద్యాధికారి, నేడు ఉచ్చుకీ, ఏ స్కూలు పైనలు తరగతినో, లేకపోతే ఏ రెండుమూడు తరగతులకో మాత్రమే చూచి, తన తనిఖీని ముగించివేస్తున్నాడు. పది, పదిహేను పుటల నివేదికమాత్రం తయారవుతుంది. అంతేగాక జిల్లా విద్యాశాఖాధికారి చేసే తనిఖీ కేవలం ఒక తతంగా మారింది.

ఇంక జిల్లా విద్యాశాఖాధికారులు ఇంతవరకూ ఏ ఉపాధ్యాయునిమీదనూ తప్పుచేసినట్లు గాని, ఉపాధ్యాయుడు తన పనిని సరిగా చేయలేదని గాని నివేదిక వ్రాయడం లేదు. కారణమేమిటి?

దీనికి 'మొగమాటం' ఒక ప్రధాన కారణం. జిల్లా విద్యాశాఖాధికారి తనిఖీ చేసేటంతకాలమూ కూడా, పాఠశాలలోని ఉపాధ్యాయులే అతని ఖర్చులన్నీ భరించడం పరిపాటి అయిపోయింది. అతడు ఆ ఊళ్లో అడుగుపెట్టినది మొదలు, తిరిగి వెళ్లిపోయేవరకూ, అతని ఆహార విహారాదులకు అన్నింటికీ ఆయ్యేఖర్చును ప్రధానోపాధ్యాయుడూ లేదా తిదితరఉపాధ్యాయులూ కలిసి భరించడం జరుగుతున్నది. ఈ విధమైన మొగమాటంవల్ల అతడు ఏ ఉపాధ్యాయుణ్ణీ తీవ్రంగా విమర్శించలేకపోతున్నాడు.

రెండవ కారణం ఏమిటంటే అర్హత గల్గిన సమర్థులైన జిల్లా అధికారులు లేకపోవడమే. పూర్వం ఐ. ఇ. ఎస్. పరీక్షలో ఉత్తీర్ణులైన మేధావంతులను, నియమించేవారు. నేడు ఇన్‌స్పెక్టరు కచేరీలో గుమాస్తాగా ఉన్నతి చేసి, ఇన్‌స్పెక్టరుగానూ, జిల్లా అధికారిగానూ, అదృష్టముంటే ఇంకా మీదకు కూడా పదవీబంధకమణం పొందుతున్నాడు. పదవి మాత్రం పెద్దదయింది గాని, సంప్రదాయాలు మాత్రం చిన్నవే.

మూడవ కారణం: బడుల సంఖ్య పెరిగిపోవడంవల్ల వాటిని సరిగా తనిఖీ చేయడానికి కాలవ్యవధి తక్కువ.

ఒక వేళ జిలా అధికారి తనిఖీ చేద్దామన్నా అతనికి బోధనారంగంలో అనుభవం తక్కువ. ఏదో ముచ్చటికి ఏ ట్రెయినింగుస్కూలులోనో, ఒకటి రెండు సంవత్సరాలు ఉపాధ్యాయుడుగా పనిచేసినప్పటి అనుభవం తప్ప, నేటి జిల్లా విద్యాశాఖాధికారులకు ఎవరికీ గూడా బోధనారంగంలో తగినంత అనుభవంలేదు. 'ఈ మేష్టరుగారు పాఠం సరిగ్గా చెప్పలేరు' అని వ్రాయగలడే గాని, సరిగ్గా ఏలాగున చెప్పడమో తాను చూపించలేడు.

వీటన్నింటికీ మించినది మరొక్క ముఖ్యకారణం ఉంది. అక్కడక్కడా తెలివైనవారూ, సమర్థులూ అయిన జిల్లా అధికారులున్నారు. వారు పద్ధతి ప్రకారం తమ నివేదికలో ఏ ఉపాధ్యాయుని గురించి వివరించేసినా, ఆ పాఠశాల నిర్వాహకులు దాన్నిగురించి పరిణామ చర్య తీసుకోరు. ఒకవేళ తీసుకున్నా సకాలంలో తీసుకోరు.

మరి కొందరి బాధ్యత

విద్యార్థులూ, వారి తల్లిదండ్రులూ, నేటి విద్యారంగంలో ఆస్తవ్యస్త స్థితికి బాధ్యులు. ఉపాధ్యాయులకూ, విద్యార్థులయొక్క సంరక్షకులకూ మధ్య సరియైన సహకారం లేకపోవడంవల్ల, విద్యార్థిని బాగుచేయడం ఉపాధ్యాయునికి చాలా కష్టమైపోతున్నది. తన కుఱ్ఱవాడు పాఠశాలకు వెళ్లుతున్నాడా లేదా? వాడు పాఠాలు చదువుతున్నాడా లేదా? పరీక్షలలో వాడికి మార్కులు ఎన్ని వచ్చాయి? బడిలో వాడి ప్రవర్తన ఎలాగుంది? మొదలైన విషయాలను గమనించే తల్లిదండ్రులు ఎక్కడో నూటికీ, కోటికీ, ఉంటారు. పరీక్షలో తమ కుఱ్ఱవాడు తప్పిపోయినప్పుడు మాత్రం ఉపాధ్యాయులమీద అభాండాలు వేస్తారు.

పాఠశాలల నిర్వాహకులు

ప్రస్తుతం దేశంలోని పాఠశాలలలో అధిక సంఖ్య, స్థానిక సంస్థల యాజమాన్యంలో ఉన్నాయి. జిల్లా బోర్డులూ, పురపాలక సంఘాలూ, ఇతర సంస్థలూ,—వీటి క్రింద ఉన్న పాఠశాలలలో చాలినంతమంది ఉపాధ్యాయులు లేరు. ఒకవేళ, ఉన్నప్పటికీ వారి పరిస్థితి చాలా హీనంగా ఉన్నది.

బస్సు దారిగాని, రైలు దారిగాని, లేని మారుమూలలనున్న కుగ్రామాలలో కూడ క్రొత్తగా సెకండరీ పాఠశాలలు స్థాపించారు. ఇన్ని ఎకరాల భూమీ, ఇంత ధనం ఇచ్చినట్లయితే మాధ్యమిక పాఠశాల లేక ఉన్నతపాఠశాల స్థాపించడానికి జిల్లాబోర్డుకిగాని, జిల్లా విద్యాశాఖాధికారికిగాని ఎవ్విధమైన అభ్యంతరం ఉండదు.

పాఠశాల తెరచేవరకూ, మండల కొలదీ వాగ్దానాలు చెయ్యడానికి పాఠశాల నిర్వాహకులకు కూడా ఎవ్విధమైన అభ్యంతరం ఉండదు. తీరా చూస్తే ఆ పాఠశాలలలో పనిచేయడానికి వచ్చిన ఉపాధ్యాయులకి ఆ ఊళ్లో ఉండడానికి ఇల్లుగాని, తినడానికి తిండిగాని దొరకవు.

సెలవు కోసం!

ఏ ఉపాధ్యాయుడికైనా సెలవు కావలసిఉంటే, అది మంజూరు కావడానికి కనీసం 5 లేక 6, సెలవు పడుతుంది. ప్రావిడెంటు ఫండులోనుండి అప్పు కావాలంటే, కనీసం ఒకటి రెండు సంవత్సరాలు ముందుగా దరఖాస్తు పెట్టుకోవాలి. వేతనవృద్ధి మంజూరుకావడం ఏ అదృష్టవంతునికో కాని జరగదు. భవనాలు సమాలంగా నాశనమై పోతున్నాయనే, వాటిని బాగు చేయిందరు.

జిల్లాబోర్డుల కున్న అధికారములన్నీ ఒక్క విద్యాసంస్థలమీదే. తక్కిన ఒకటి రెండు శాఖలలో వీటికి అధికారమున్నా అది ఏ మంత పరిగణింపబడనివి విషయంకాదు. జిల్లాబోర్డు మైనస్ ఎడ్యుకేషన్ ఈజ్ ఈక్వల్‌టు జీరో (జిల్లాబోర్డునుంచి విద్యను తీసివేస్తే మిగిలేది సున్నా అని ఒక సమీకరణ మున్నట్లు పెద్దలవచనం.

ఉపాధ్యాయుల్లో కార్యదీక్ష మృగ్యం

ఇంక అన్నిటికన్నా ముఖ్యకారణం ఉపాధ్యాయుడే. ఉపాధ్యాయులకు జీతాలు చాలవని అందరూ అంగీకరించిన విషయమే. కానీ, ఒక సామాన్య కార్మికునికున్న చిత్తశుద్ధి కార్యదీక్ష నేటి ఉపాధ్యాయునిలో కన్పించవు. నిక్కచ్చిగా తమ విధులను నిర్వరిస్తూన్న ఉపాధ్యాయులు ఈ నాడు నూటికి పాతికమందికంటే ఎక్కువ ఉండరు అక్రమంగా లోపాయికారీగా చదువులు చెప్పేవాళ్లు ఉద్యోగంలో ఉండకూడదనే నియమం వర్తింపచేసేటట్లయితే, నేటి ఉపాధ్యాయులలో నూటికి తొంబది మందిని ఉద్యోగమునుండి తొలగించవలసి వస్తుంది.

భావి భారతపౌరులకు ఆదర్శప్రాయులుగా ఉండవలసిన నేటి ఉపాధ్యాయుడు పవిత్రమైన పాఠశాల ఆవరణలోనే విద్యార్థులసమక్షంలోనే ప్రధానోపాధ్యాయుడు చూస్తూ ఉండగానే, నిరాఘాటంగా ధూమపానం చేస్తాడు. పిల్లలు తప్పులు చేస్తే దిద్దవలసిన ఆచార్యవర్యుడు, తానే స్వయంగా డబ్బువేసి చీట్లపేక ఆడుతాడు.

పట్టిగిరీశాలు

పోనీ వారిలో వారికైనా ఒకరిమీద ఇంకొకరికి గౌరవభావం ఉందా అంటే అదీ పూజ్యమే. "ఆ డివిజను మేష్టరుకేమీరాదు. వాడుచెప్పినదంతా తప్పు. నేను చెప్పినదేరైటు." అని ఒక ఉపాధ్యాయుడంటే, "వాడిమొగం. వాడికసలు ప్రపంచజ్ఞానమే లేదు"అని అంటాడు రెండోవాడు. ఉపాధ్యాయులలో ఉపాధ్యాయులరీవిధంగా అనుకుంటే కొంతలో కొంత బాగానే ఉండును. కానీ విద్యార్థుల సమక్షంలో తదితర ఉపాధ్యాయులను విమర్శించడం చాలామందికి అలవాటు.

చాలామంది ఉపాధ్యాయులు తాముపాఠాలు సరిగా చెప్పకపోవడమే కాకుండా చెప్పేవాళ్ళనికూడా తిన్నగా చెప్పనీయకుండా ప్రక్కనే కూర్చొని లోకాభిరామాయణం మొదలు పెట్టడం అనేకబడుల్లో పరిపాటి అయిపోయింది. అంతేకాదు తనవిధిని సక్రమంగా నిర్వరిస్తూన్న సోదరోపాధ్యాయుణ్ణి హేళనచేయడంకూడా కొంతమంది ఉపాధ్యాయులకు ఆచారమైపోయింది.

మరొక ముఖ్యవిషయమేమిటంటే- ఒకవంకమాకు జీతాలు చాలవు బాబోయ్ అనిగోలచేస్తూనే ఉంటాడు. మరొకవంక తమకంటే పైఉద్యోగులు తాలూకు కచ్చేరీలకుపోయి అక్కడి గుమాస్తాలకు సెలవుపదీ, ఐదూ 'మామూళ్లు' మేపుతూనే ఉంటాడు. మొత్తంమీద ఒక్కమాటలో చెప్పాలంటే నేటిఉపాధ్యాయుడు తనహీన పరిస్థితికి తానే ప్రధానకారణ మవుతున్నాడు.

నిర్మొగమాటంగా సంస్కరణలు

సెకండరీ విద్యావిధానంలో లోపాలన్నింటినీ ఏవిధంగా సవరించగలం? ఫలితాలకు కొంతకాలంపట్టినా తక్షణం ఈక్రింది పనులుచేస్తే మేలుమార్గంలో పడగలం.

తక్షణం ఉపాధ్యాయులకందరికీ, కేంద్ర వేతన నిర్ధాయక సంఘం చేసిన సూచనల ప్రకారం జీతాలను ఎక్కువ చెయ్యాలి. ఇందు నిమిత్తమయ్యే అధిక వ్యయాన్ని ఎదుర్కొనడానికి లక్ష్మణస్వామి మొదలియారు సంఘం చేసిన సూచనలను పాటించాలి.

కేవలం ఉపాధ్యాయుల జీతాలు హెచ్చు చేసినంతమాత్రాన విద్యావిధానం బాగుపడదు. పాఠాలు సరిగ్గా చెప్పని ఉపాధ్యాయులనూ, అక్రమమైన పైవేటు చెప్పే ఉపాధ్యాయులనూ, నిర్దాక్షిణ్యంగా, మినహాయింపులు లేకుండా, ఉద్యోగాల నుండి బర్తరఫు చెయ్యడంగాని, శిక్షించడంగాని చెయ్యాలి.

పూర్వములవలెనే ఐ. ఇ. ఎస్. పరీక్షలను పెట్టి, ఎం. ఏ. ఫస్టు, సెకండు క్లాసులలో ఉత్తీర్ణులయిన వారిని మాత్రమే జిల్లా అధికారులుగా నియమించాలి. జిల్లా అధికారిగా నియమించే ముందు కనీసం ఐదు సంవత్సరాలైనా అతనికి బోధనా రంగంలో అనుభవం ఉండాలి. ఎం. ఏ. ఫస్టు సెకండు క్లాసులలో ఉత్తీర్ణులయ్యి, ప్రధానోపాధ్యాయులుగా గాని, ఉపవ్యాసకులుగా గాని పనిచేస్తున్నవారిని కూడా జిల్లా విద్యాశాఖాధికారులుగా వెయ్యాలి.

4 జిల్లాలోనున్న ఉన్నత పాఠశాలల సంఖ్యను బట్టి, ప్రతిజిలాను, కొన్ని మండలాలుగా విభజించాలి. ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క మండలికి విద్యాశాఖాధికారిని నియమించాలి. వీరు తమ అజమాయిషీలో నున్న పాఠశాలలపై హఠాత్పరీక్షలను చేస్తూ ఉండాలి. ఒక్కొక్క మండలికాధికారి క్రింద 20 కి మించకుండా పాఠశాలలుండాలి.

ప్రస్తుతం పట్టభద్రులైన ఉపాధ్యాయులకూ, ఒకటవశ్రేణి పండితులకూ ఉన్నమూడిరిగానే, సెకండరీగ్రేడు ఉపాధ్యాయులకూ తదితరులకూ 'కాన్ఫిడెన్షల్ రిపోర్టు' విధానం ప్రవేశపెట్టాలి. ప్రధానోపాధ్యాయుడు తన కాన్ఫిడెన్షల్ రిపోర్టులో ఎవరికైనా సక్రమంగా లేదని రిపోర్టు చెయ్యగానే, ఆ ఉపాధ్యాయుణ్ణి కేవలం బదిలీచెయ్యడంతోనే ఊరుకోనక జుల్మానా విధించడం ద్వారాగానీ, వేతనవృద్ధిని నిలిపివేయడం ద్వారాగాని, శిక్షించాలి.

ఉపాధ్యాయులు చీట్లపేక ఆడడం, విద్యార్థుల సమక్షంలో పాఠాలాగడం, ఘోరమైన నేరముగా పరిగణించి శిక్షించాలి.

ఉపాధ్యాయులకందరికీ ఏ. సీ సీ; ఎన్. సీ సీ; వంటి శిక్షణ తప్పనిసరిగా ప్రవేశపెట్టాలి. విద్యార్థులలో క్రమశిక్షణ సరిచెయ్యాలంటే ముందు ఉపాధ్యాయుని క్రమశిక్షణ బాగుచెయ్యాలి ఈవిధంగా ముందు ఉపాధ్యాయుణ్ణి సంస్కరిస్తేనే కాని, విద్యావిధానం బాగుపడదు.

(8) నిర్వాహకుల విషయంలో తప్పనిసరియైనది ఒక్కటే సలహా. రాష్ట్రంలోనున్న అన్ని పాఠశాలలనూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలి. పాఠశాలలు బాగుపడాలంటే ఇది తప్ప గత్యంతరం లేదు.

(9) విద్యార్థియొక్క సంరక్షకులకూ, ప్రధానోపాధ్యాయునికీమధ్యనున్న హితసంబంధం ఉండాలి. దనరా పరీక్షలలోనూ, పండుగ పరీక్షలలోనూ, విద్యార్థికివచ్చే మార్కుల పట్టికను తల్లిదండ్రులకు పంపించాలి. చాలా పాఠశాలలలో ఈ విధంగా జరగడం లేదు. తల్లిదండ్రుల సంఘములను స్థాపించి, తరుచుగా సంఘ సమావేశములలో విద్యార్థుల అభివృద్ధినిగురించి చర్చలు జరపాలి.

తక్కిన ఉపాధ్యాయులయొక్క పనిని పర్యవేక్షించడానికి వీలుగా, ప్రధానోపాధ్యాయులకు బోధనావిషయమై పనిలేకుండా మినహాయింపు చెయ్యాలి. ఫస్టు, సెకండు క్లాసులలో పట్టభద్రులైనవారికి, ప్రధానోపాధ్యాయులనుగా నియమించడంలో ప్రాముఖ్య మివ్వాలి.

క్రొత్తగా స్థాపించే సెకండరీ పాఠశాలలకు ప్రభుత్వం పరిగణన ఇచ్చేముందు, భవనం, ఆటస్థలంతోపాటు ఉపాధ్యాయులకు వసతి సౌకర్యాలు కూడా ఉన్నాయో లేవో పరిశీలించాలి.

ప్రస్తుతం విద్యావిధానంలో నున్న ముఖ్యమైన లోపాలనూ, వాటిని సరిదిద్దడానికి అనువైన మార్గాలనుకూడా, పైన చూపించాను. ఇంతకంటే మంచి సూచనలు ఉండవచ్చు, ఉంటాయి ప్రభుత్వానికి సూచనలు అందలేవని గాని అందివని గానీ అనుకోజాలము. సూచనల స్వీకరణకు పరిపాలనావ్యవస్థకూ పరిపాలకులకూ ఓపిక శ్రద్ధ ఉండాలి. మరి వారు చెస్తే నేగదా మనం చేయగలము.

నేల విడిచి ఎల్లల సాము

శ్రీ మోదుగూరు వేణుగోపాల శెట్టి

చెంగల్పట్టు, ఉత్తరార్కాడు, సేలం, బళ్ళారి, గంజాం, జిల్లాలోని అచ్చమైన తెలుగు భూభాగాలూ, మైసూరు రాజ్యములోని తెలుగు ప్రాంతాలు అనేకం ఆంధ్రప్రదేశంలో చేరవలసివుండగా, పై చెప్పబడిన జిల్లాలలో నేకాక, రాజధానీనగరం అయిన మదరాసులోనున్నూ తెలుగు భాషమీద కత్తిగట్టి అన్ని పాఠశాలల్లో తెలుగుభాషనుతీసివేయడం జరిగి వుండగా ఈ అన్ని సమస్యలూ ఒకే పారి ఒకే సూత్రంమీద పరిష్కారం జరగాలి అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టుబట్టకుండా చిత్తూరుజిల్లాలోని సరిహద్దులకు ముఖ్యంగా తిరుత్తని తాలూకాకు మాత్రం సరిహద్దుల పరిష్కార వ్యవహారం పరిమితమైనట్టి సంప్రదింపులకు ఒప్పుకోవడం బాధాకరంగానే వున్నదని మనవిచేస్తున్నాను.

"తమిళ అరసుకజగం" వగైరా రూపాలతో కొందరు తమిళవాదులు సాగించుచున్న ఉద్యమములోని పదను అందరు పసిపట్టి మాచుచు నేచున్నారు. మదరాసు ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడారుగారికి తమిళవాదుల అల్లరి, హంగామాల బలం తెలియకపోలేదు. ఈ తమిళవాదుల ఉద్యమ విధానానికి లోపాయికారీగా మద్దతునిస్తూవున్న మదరాసు శాసనసభ్యులు కుడు ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ రాజాజీగారల మనస్తత్వం గోచరం కాలేకపోలేదు. విశాలదృక్పథము, రాజకీయనైపుణ్యము కలిగిన శ్రీ కామరాజా కొలమునకు కట్టుబడి కథాకలాపం జరిపిస్తూ వున్నారనుట తేటతెల్లము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మంత్రివర్గము అన్ని విషయాలను కూలంకషంగా మున్ముందు చర్చించి తీర్మానించుకొని, సరిహద్దుల పరిష్కారమునకు పూనుకోనవలెను. మదరాసు ప్రభుత్వము పన్నిన చతురస్రాకృతి వలలోని జీవరు ఎట్టెదికో ఆ సూత్రాలమీద వ్యవహారకాండను సాగించితే ఆంధ్రమునకు ఒరిగినవచ్చునది ఎంత? తరిగిపోవునది ఎంతో? అను విషయాన్ని దీర్ఘముగా ఆలోచించవలెను. నిజమాలోచించి స్థూలదృష్టితో పరికించి యాచినచో ఆనాటి ఆంధ్రప్రభుత్వం ఎంతి బలహీనముతో ఆ సూత్రాలను అంగీకరించినది తెలియకపోదు. మదరాసు ప్రభుత్వపు చతురస్రాలూ చిత్తూర

నెహ్రూ - ఐక్ సమావేశం

అవకాశమని లోహియా అభిప్రాయం

హైదరాబాదు, డిసెంబరు 13: ప్రధాని నెహ్రూ అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌ల సమావేశం ముగిశాక అవకాశం అని సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టరు రామ్ మనోహర్ లోహియా అన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు:

"అమెరికా రష్యాల మధ్య ఇతోధిక సద్భావం నెలకొల్పేందుకు, ఈ సమావేశాన్ని భారత ప్రధానిని వినియోగించాలి. బ్రిటన్ - అమెరికాల స్నేహం, భారతదేశం - బ్రిటన్ దేశాల సంబంధాలూ, వార్సా ఒడంబడిక - ఈ మూడూ ప్రస్తుత ప్రపంచానికి ప్రధాన అరిష్ట కారణాలు. అమెరికా అధ్యక్షునితో సమాలోచనలు జరిపే సందర్భంలో ఈ మూడింటినీ తొలిగించి వాటిస్థానే భారత, అమెరికా దేశాల ప్రజలమధ్య, భారత రష్యా దేశాల ప్రజలమధ్య, రష్యా-అమెరికా దేశాల మధ్య ఇతోధిక సన్నిహిత స్నేహ సద్భావాలు నెలకొల్పేందుకు భారత ప్రధాని ప్రయత్నించాలి. అమెరికా రష్యా దేశాలమధ్య ఇప్పటికంటే సద్భావం పెంపొంది శ్వేతేతరజాతుల పట్ల హానికరమైన వైఖరి మారితే గ్రహంద ప్రజల చిరకాలవాంఛితమైన శాంతి సుస్థిరం కాగలదు."

"భారత ప్రధానికి ఇప్పుడొక అపూర్వ అవకాశం లభించింది. ఇటువంటి అవకాశం ఇకముందు రాకపోవచ్చు."

ప్రపంచ వ్యవహారాలపట్ల భారతదేశ శాఖ అధ్యక్షుడు జరిగిన సభలో 'భారతదేశ విదేశాంగవిధానం' అనే అంశంపై ప్రసంగిస్తూ డాక్టరు లోహియా పై విధంగా చెప్పారు.

అహారవిషయంలో చిక్కులు ఉండవు

జెయిన్ వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 13: ఆహార విషయంలో ఎలాంటి గడుపరిస్థితికి అవకాశంలేదనీ, అయితే కొద్దిమాసాలవరకు పరిస్థితిని శ్రద్ధగా గమనిస్తూ ఉండటం అవసరమనీ ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. పి. జైన్ చెప్పారు.

పార్లమెంటు సంఘానికి ప్రభుత్వ ఆహారవిధానాన్ని వివరిస్తూ చాలా రాష్ట్రాల్లో యీసారి పరిపంట, అన్ని విధాలా ఉత్తమంగా ఉన్నదనీ, గోధుమ దిగుమతులతో పాటుగా, కొత్తపంట వచ్చే వరకు పరిస్థితిని గమనించవలసి ఉన్నదనీ శ్రీ జైన్ అన్నారు.

ఆహారధాన్యాల పంపిణీ ప్రధాన అంశంఅనీ, దీనికి సమర్థమైన ఒక విధానాన్ని రూపొందించాలనీ భావిస్తున్నట్లు ఆహారమంత్రి చెప్పారు.

పోకు వర్తకులకు సరుకు నిలువుదల

శ్రీ జైన్ యింకా యీ విధంగా అన్నారు. "ఆహారధాన్యాలను పోకు వ్యాపారస్థులకు చప్పయిచేయడం నిలిపివేశాము. పిరికిబడులు, నకిలీ వ్యాపారం 10 వేల టాకాలకు మించిన సెలవిచ్చి పిటిదాన్నా చిల్లర వర్తకులకు సరుకును సరఫరా చేయటం జరిగింది. మూడ్ ప్రతిష్ఠంభనవరకు యీ విధానం తృప్తికరంగానే కొనసాగింది. ఈ చౌక దుకాణాల విధానంలోని కొన్ని అవకతవకలను సవరించటానికి ప్రభుత్వం, కమిటీ, పర్యవేక్షణలను యిప్పుడు తీవ్రం చేస్తున్నది."

రాష్ట్ర వ్యవసాయ మంత్రుల సమావేశం

రాష్ట్ర వ్యవసాయమంత్రుల సమావేశం, యీ నెల 27 నుంచి 29 వరకు యిక్కడ జరుగుతుంది.

జపాన్ పరిపాలన విధానంలో సాధించిన అభివృద్ధి, రసాయనిక ఎరువుల సప్లయి, పంటనీ, ఉపయోగాలు, నుంచి విత్తనాలను ఉత్పత్తి చేయటంలో జరిగిన అభివృద్ధి, భూసార రక్షణలో తీసుకున్న అంశాలను యీ సమావేశం చర్చిస్తుంది.

పశ్చిమాసియా సమావేశం

పర్షియా ఆహ్వానానికి ఇరాక్ సమ్మతి

బాగ్దాద్, డిశంబరు 18: ముస్లిం రాజ్యాలమధ్య ఉత్పన్నమైన వివాదాలను పరిష్కరించే నిమిత్తం పశ్చిమాసియా రాజ్యాల సమావేశంలో పాల్గొనటానికి ఇరాక్ ప్రభుత్వం అంగీకరించింది.

పర్షియా పంపిన యీ ఆహ్వానాలకు టర్కీ, పాకిస్తాన్‌లు కూడా ఆమోదించాయని నమ్మకంగా తెలుస్తున్నది.

ప్రజాప్రాతినిధ్యం బిల్లుకు రాజ్య సభ ఆమోదం

న్యూఢిల్లీ, డిశంబరు 13: ప్రజాప్రాతినిధ్య (బాలురవ సవరణ) బిల్లును రాజ్యసభ ఆమోదించింది. దీని ప్రకారం వోటర్ల వయోపరిమితి యీ నెల 16 వరకు గడువు పెరుగుతుంది.

ఈ బిల్లు మూలంగా చాలామంది కొత్త వోటర్లుకు వోటర్లుగా నమోదు కావటానికి అవకాశం కలుగుతుంది.

ఘరానా దొంగలు

హైదరాబాదులో 5 గురి అరెస్టు

హైదరాబాదు, డిశంబరు 13: పలు రాష్ట్రాలలో దొంగతనాలు చేసి అరితేరిన దొంగలముఠాను నగర రహస్య పోలీసులు అరెస్టుచేశారు.

ఈ ముఠాలో మొత్తం అయిదుగురిని అరెస్టుచేసి నగర మేజస్ట్రేట్లలో ఒకరి వద్ద హాజరుపెట్టి దర్యాప్తు జరిగేవరకూ జైలులో ఉంచేందుకు పోలీసులు అనుమతి పొందారు.

గతరాత్రి ఒకపోలీసు మామూలుగా గస్తీ తిరుగుతున్నాడు. ఒక దుకాణం వద్ద ఇద్దరు దేనినో అరపెట్టడం కనిపించింది. ఏదో అనుమానం వచ్చి పోలీసు అక్కడకు కొంచెం దూరంగా ఆగాడు. కొంచెం సేపటికి అక్కడికి రెండు సైకిళ్ళ రిక్షాలు వచ్చినయి. అంతలోపల దుకాణముందు ఏదో అరపెడుతున్నట్టుగా ఇద్దరు వ్యక్తులూ బయటికివచ్చి ఆ రిక్షాలలో ఎక్కి వెళ్ళిపోవడం వెనకనే పోయారు. వాటిలో ఒక రిక్షా వెంటనే పోలీసు వెళ్ళాడు. అట్లా వెళ్ళగా వెళ్ళగా ఒక పోలీసుపేటకు వచ్చింది. వెంటనే ఆ రిక్షానుఆపి అందులోని వ్యక్తిని పోలీసు అరెస్టుచేశాడు. ఈ లోగా రెండో రిక్షాలో బయలుదేరిన వ్యక్తులు జాంపల్లి రైలుస్టేషనుకు వెళ్ళి పారిపోకుండ రైలుస్టేషనుకు వెళ్ళి పోకుండ అట్టిపెట్టే గదిలో ఎక్కి కొన్ని వస్తువులను ఇచ్చారు. వారిలో ఇద్దరిని పోలీసు స్టేషనువద్దనూ, ఒక వ్యక్తిని ముంబిరంలో ఒకరిని అరెస్టుచేశారు. ఈ అయిదుగురి పేర్లూ ఇవి: (1) అబుల్ రసూల్ (2) నజీర్ హుస్సేన్ (3) జహూరుద్దీన్ (4) అబుల్ సలామ్ (5) వీరేంద్రకుమార్ వీరందరి స్వస్థలమూ వీహారు రాష్ట్రమట. అరెస్టయిన వారి వద్దనుంచి ఇంతవరకూ 200 వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుల్తాన్ బజార్, అచద్ రోడ్డులో ఇటీవల జరిగిన దొంగతనాలకు వీరే కారణం అని అంటున్నారు.

శ్రీశైలానికి విద్యుచ్ఛక్తి, నీరు

అభివృద్ధి సంఘ యోచన

హైదరాబాదు, డిసెంబరు 18: శ్రీశైల దేవాలయ అభివృద్ధి సంఘ సభ్యులు నిన్న సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ గ్రాంధి వెంకటరెడ్డియాయుడు అధ్యక్షతన సమావేశమై శ్రీశైలంలో నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి ఏర్పాటు, మలేరియా నివారణ మొదలైన సౌకర్యాలు కలిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

దారిదాపులనుంచి శ్రీశైలం వచ్చే రోడ్డు మలుపులలో సిమెంటు, కంకరతో గట్టిపని చేయించాలని, శ్రీశైలంలో ఒక అతిథిగృహం నిర్మించాలని ప్రభుత్వానికి సంఘం సిఫార్సు చేసింది.

దేవాలయం మరమ్మత్తులకు ఇదివరకే ప్రభుత్వం దేవాలయ ఉద్ధరణ నిధి లోనుంచి 30 వేల రూపాయల మంజూరు చేసింది. ఇతర దేవాలయాలనుంచి 4 వేల రూపాయలు, ప్రజలనుంచి 8 వేల రూపాయలు వచ్చాయి. ప్రజలనుంచి మరికొంత ధనం సాధ్యమైనంత త్వరలో విరాళంగా సేకరించాలనీ, అభివృద్ధి సంఘసభ్యుడు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పనూ, కోశాధికారి శ్రీ సి. వెంకటరెడ్డినీ మైసూరు మహారాజా జాతిదిగ్గజాలకు రాయబారం పంపి మరికొంత ధనం విరాళంగా సేకరించాలనీ తీర్మానించారు.

వచ్చే సమావేశం శ్రీశైలంలో జరుపుతారు.

నిన్నటి సమావేశానికి శ్రీయుతులు కె. ఎ. పద్మనాభరావు, ఎం. మల్లప్ప, జె. జయలక్ష్మీనారాయణ, సి. వెంకటరెడ్డి, ఆర్. వెంకటరెడ్డి, జి. రామమూర్తి, త్రియంబకలాల్ హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానంపై సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకూడా వచ్చారు.

గవర్నరుకు కాకినాడలో పౌరసన్మానం

'ఆంధ్రపత్రిక' ప్రతినిధి

కాకినాడ, డిసెంబరు 18: ధరల పెరుగుదల అరికట్టడానికి ఆహారోత్పత్తి పెంచాలని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ నందూలాల్ మాధవలాల్ త్రివేది ఈరోజున సూచించారు. ప్రజలలో ప్రభుత్వంపట్ల విశ్వాసాభిమానాలు పెంపొందించి, ప్రభుత్వం ఋణాలు ఇవ్వమని కోరినప్పుడు ఇతోధికంగా డబ్బు ఇవ్వడానికి ముందుకు వచ్చేటట్లు చేసే భాధ్యత పురపాలక సంఘాలమీద ఉన్నదని శ్రీ త్రివేది ఉద్బోధించారు.

గవర్నరు శ్రీ త్రివేది నేటి సాయంకాలం పోతుర్లకోట నుంచి ఇక్కడికి వచ్చారు. పురపాలక సంఘం కార్యాలయంలో వారికి పౌరసన్మానం జరిగినది. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ డి. భాస్కరరావు పురపాలక సంఘం తరఫున శ్రీ త్రివేదికి సన్మానపత్రం సమర్పించారు.

సన్మానపత్రంలో ఆహార ధాన్యాల ధరల పెరుగుదల గురించి ముచ్చటిస్తూ దానిని అరికట్టవలసిన ఆవశ్యకత గురించి శ్రీ త్రివేదికి విన్నవించారు. కుటీరపరిశ్రమలను ప్రధానమైన రైలు మార్గాన్ని కాకినాడ మీదుగా మరలించవలసిన అవసరం గురించి, రేలుమార్గం, పనరంలోని ప్రధానమైన రహదారి కలిసేచోట ప్రయాణికుల సౌకర్యానికి వంతెన నిర్మించవలసిన అవసరం గురించి కూడా పురపాలక సంఘం నివేదించినది.

సన్మాన పత్రానికి సమాధానం ఇస్తూ శ్రీ త్రివేది పంచవర్ష ప్రణాళిక కాలంలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకుగాను పురపాలక సంఘం కోరిన ఋణం గురించి ప్రస్తావించారు. ఆ ఋణం తీర్చగలిగినకొద్దీ తగినకు ఉన్నదనే విశ్వాసం ప్రభుత్వానికి కలిగిందనవలసిన బాధ్యత పురపాలక సంఘం మీద ఉన్నదని ఆయన అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలుపరచేసుకుని, ఆ ప్రణాళిక విజయవంతంగా అమలు జరుగడానికి ప్రజలు అందరూ తోడ్పడవలసిన ఆవశ్యకత ఉన్నదని ఆయన ఉద్బోధించారు.

బుడాపెస్ట్‌లో 28 మంది మృతి

(1వ పేజీ 3వ కాలం తరువాయి)

హోర్వాత్ నేటి సమితి కార్యదర్శిని కలుసుకొని మాట్లాడారు. ఏమి మాట్లాడింది మాత్రం తెలియరావడం లేదు. ఈయన తిరిగి జేనీవాకి పోతున్నారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ రష్యా ప్రధాని శ్రీ బుల్గానిన్‌కు హంగరీనుంచి రష్యాసైన్యాలను ఉపసంహరించవలసిందని, అప్పుడు ఆయుధాల తిగ్గింపు సమాలోచనలు జరపడానికి వీలుగా వుంటుందని ఒక ఉత్తరం వ్రాస్తారని - అమెరికా ప్రభుత్వోద్యోగులు చెబుతున్నారు. అధ్యక్షుడు ఒక సెలరోజులనుంచీ ఇలాటి ఉత్తరాన్ని వ్రాయాలని ఆలోచిస్తున్నాడట; గతిమాసం రష్యా ప్రధాని వ్రాసిన ఉత్తరానికి ఇది ప్రత్యుత్తరంగా వెడుతుందిట.

రష్యా జోక్యం

హంగరీ ఆంతరంగిక వ్యవహారాలలో అమెరికా జోక్యాన్నిగురించి చర్చించాలని రష్యాచేసిన ప్రార్థనను ఇక సమితి చర్చిస్తుంది. ఫిర్యాదును సమితి చర్చించాలని నేడు ఈ వ్యవస్థ సార్వభౌమ సంఘం సిఫార్సుచేసింది దీన్ని చర్చకు పెట్టాలన్న ప్రతిపాదన ఈ సంఘంలో అమెరికాకూడా బలపరిచింది సమితి సర్వసభ్య సమావేశంలో చర్చకువచ్చేముందు సమితి రాజకీయసంఘంలో దీన్ని గూర్చి చర్చ జరుగుతుంది.

సమితిలో 20 రాజ్యాల తీర్మానం మీద ఓటు జరిగినప్పుడు ఆసియా ఆఫ్రికా రాజ్యాల కూటమిలో చీలికలు వచ్చినందుకు ఎవ్వరూ ఆశ్చర్యపోవడం లేదు. అందులో పెద్ద విచిత్రంగాని, రాజకీయంగాని ఏమీ లేదని అంతా అంటున్నారు. భారతదేశం, మరికొన్ని దేశాలు తటస్థంగా వుండగా బర్మా శ్రీలంక మొదలైన దేశాలు ఆతీర్మానానికి అనుకూలంగా ఓటుచేశాయి. అయితే భారతదేశం తటస్థంగా ఉన్నందుకు ఎవ్వరూ ఏమీ అనుకోవడంలేదు. అట్లా తటస్థంగా వుండటమే మంచిదని పాశ్చాత్య రాజ్యాలుగూడా భావిస్తున్నాయి. ఎందుతనంటే, వీరు ఇప్పుడు శ్రీ నెహ్రూ ఈహంగరీ తీర్మానాలలో మధ్యవర్తిగా పనిచేసే భాగ్యం కలుగుతుందన్న భావానికి వస్తున్నారు. అపని చేయగలంటే భారతదేశం ఎటుప్రక్కకుగాని తిరగనిస్థితిలో వుండటం మంచిది. అందువల్ల నే ఈహంగరీ తీర్మానాల విషయంలో అదిమంచి భారతదేశం అనుసరించిన విధానపు అసలుఅర్థం ఇప్పుడు ఈ పాశ్చాత్యరాజ్యాలకు అవగతమవుతున్నది.

నెహ్రూ కలగజేసుకోవాలి

పాశ్చాత్య రాజ్యాలు భారతదేశం ఈ విషయంగా తిరుగుతున్నట్లు బ్రిటన్‌నుంచి వచ్చినవార్తలు స్పష్టం చేస్తున్నాయి. నేడు కొంతమంది కార్మికపక్షం పార్లమెంటు సభ్యులు భారత హైకమిషనర్ శ్రీ మతి విజయలక్ష్మి పండిత లను కొని, హంగరీనుంచి రష్యా సైన్యాలు వైదొలగేట్లు చూడవలసిందిగా శ్రీ నెహ్రూను కోరవలసిందని చెప్పారు. రష్యాసైన్యాలు, పశ్చిమరాజ్యాల మధ్య తిరిగి సయోధ్య ఏర్పడేట్లు చూడవలసిందిగా కూడా ఆయనకు చెప్పవలసిందిగా కోరారు.

కార్మికపక్షం కౌన్సిల్ సభలో కూడా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. హంగరీ నుంచి రష్యా సైన్యాలు వైదొలగేటట్లు, రష్యా పశ్చిమరాజ్యాల మధ్య తిరిగి సయోధ్య ఏర్పడేటట్లు ప్రయత్నించవలసిందిగా, బ్రిటిష్ ప్రభుత్వం శ్రీ నెహ్రూను కోరాలి అని వీరి తీర్మాన లక్ష్యం. భారత రాజ్యసభలో హంగరీ ఉదంతాన్ని గురించి మాట్లాడుతూ శ్రీ నెహ్రూ అక్కడ జాతీయ ఉద్యమం పొసుతున్నది అని అన్నమాటలను బ్రిటిష్ విదేశాంగమంత్రి మెచ్చుకుంటున్నారు.

జయదేవభక్త సంఘం

మద్రాసు, డిశంబరు 11: శ్రీ జయదేవభక్త సంఘం యాభయవార్షికోత్సవ రామాయణ మొదలివిధి కలిని రామన్న చెట్టి సత్రంలో ఆదివారం 16 సాయంత్రం 6 గంటలకు శ్రీ శే. రాజగోపాలరావు జయదేవ చరిత్రం గురించి ఉపన్యసిస్తారు.

ఈజిప్టుతో బ్రిటన్ చర్చలు?

జెనీవాలో సమితి అధ్యర్యంలో

కైరో, డిశంబరు 18: సూయజ్ సమస్యను పరిష్కరించుకోడానికి బ్రిటన్, ఫ్రాన్సులు ఈజిప్టునుకలుసుకోవాలని వాంఛిస్తున్నాయని, త్వరలో సమావేశం సమితి అధ్యర్యంలో సమితి కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ సమక్షంలో జెనీవాలో జరగవచ్చునని పశ్చిమ ఆసియా వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

సూయజ్ సమస్యనుగురించి అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డలెస్, బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్‌తోను, ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ పినోతోను మాట్లాడినట్లు, ఈ సమాలోచనలు పై రెండుదేశాల విదేశాంగమంత్రులు తాము ఈజిప్టు విదేశాంగమంత్రి డా॥ ఫౌజీని కలుసుకొని ఈ సమస్యను గురించి మాట్లాడ్డానికి సిద్ధంగావున్నామని శ్రీ డలెస్ తెలియజేసినట్లు తెలుస్తున్నది.

ఇంతేగాక వీరు యీ సమస్యా పరిష్కారానికి ఈజిప్టు పెడుతున్న షరతులను అంగీకరించడానికి కూడా సిద్ధంగా వున్నట్లు డా॥ ఫౌజీతో భద్రతాసంఘం నిర్ణయించిన 6 సూత్రాలను ఆధారంగా చర్చలను సాగించడానికి, ఈ సూత్రాలకు సమితి కార్యదర్శి చెప్పిన అర్థాన్ని ఆమోదించడానికి కూడా వీరు సంసిద్ధులౌతున్నట్లుకూడా తెలుస్తున్నదని ఈవార్తా సంస్థ వెల్లడి చేస్తున్నది. అక్టోబరు 24 తేదీ నాడు సమితి కార్యదర్శి ఈ సూత్రాల అర్థాన్ని వివరించినూ ఈజిప్టు విదేశాంగమంత్రి డా॥ ఫౌజీకి ఒక ఉత్తరం వ్రాశారు. ఆ అర్థం ప్రకారమే ఈ 6 సూత్రాలను ఈజిప్టు ఆమోదించింది. ఆ ప్రకారమే ఇప్పుడు ఈసమాలోచనలు జరగగలవని భావిస్తున్నారు.

ఇక సయిద్ రేవునుంచి బ్రిటిష్, ఫ్రెంచి దురాక్రమణదారుల ఉపసంహరణం పూర్తికావస్తున్నది. ఇది ఇప్పుడు ఏతీరలలో సైనాయీ ద్వీపమైనా ఈజిప్టు పరిపాలనలోకి వస్తుందని ఈ పత్రిక ఆసియా వార్తాసంస్థ తెలియజేస్తున్నది. ఈ ఉపసంహారం పూర్తికాగానే అక్కడి అన్ని బ్యాగ్యాతలను సమితి సైన్యాలు వహించడానికి సన్నద్ధం అవుతున్నాయి. ఈ జిప్టుకూడా సయిద్ రేవును ఈ ఉపసంహరణం పూర్తికాగానే వశం చేసుకోడానికి 1500 మంది సైనికులను ఇస్మాలియాలో నిల్పుతోంది. ఈజిప్టు సైన్యాలకు, దురాక్రమదారిసైన్యాలకుమధ్యగల భారత సైన్యాలు నిలబడి వున్నాయి. మొత్తం 1500 మంది ఈ పోలీసులు కనీవారం వాటికి ఈ రేవుపట్టణంలో ప్రవేశించవచ్చునని తెలుస్తున్నది.

సయిద్ రేవులో ప్రజలు నేడు ఒక బ్రిటిష్ సైనికోద్యోగిని విచిత్రంగా తుడిగాత్రుణ్ణిచేశారు. ఆ ఉద్యోగి ఒక కారులో పోతూవుండగా, ఈ జిప్సియన్‌లు ఇన్ని రొట్టెముక్కలు ఆయన మీదకు విసిరారు. వాటిల్లో ఒక బాంబు గూడా వుంది. అది పగిలి కారును దెబ్బ తీసింది. ఆ కారులో వున్న ఉద్యోగికి ఒళ్ళంతా దెబ్బలు తగిలాయి.

ఇప్పుడిప్పుడు అమెరికాపత్రికలలో పడుతున్న వార్తలనుబట్టి సమితి యుద్ధవిరమణ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాతగూడా తిరిగి ఈజిప్టులో దురాక్రమణను పొగిండడానికి ఫ్రెంచివారు ప్రయత్నించారని, బ్రిటిష్ వారిని ఇందుకోసం ఒత్తిడిగూడా చేశారని తెలుస్తున్నది. ఇలాటి వార్తలను నేడు న్యూయార్కు హెరాల్డ్ ట్రిబ్యూన్ అనే పత్రిక ప్రకటించింది.

సయిద్ రేవునుంచి ఆ పత్రిక విలేఖరి పంపిన ఈ వార్తలలో ఇట్లావుంది: "ఇక్కడ పరిగ్గా 12 రోజుల క్రితం గూడా ఫ్రెంచివారు తిరిగి దురాక్రమణ సాగిద్దామని బ్రిటిష్ వారిని బలవంతం చేశారని, అయితే బ్రిటిషువారు తాముమాత్రం ఇందులో చేరం అనడంతో ఫ్రెంచివారి కాళ్లు చల్లబడ్డాయని ఇక్కడివారు అంతా అంటున్నారు. ఈ పరిణామాలను ఫ్రెంచి, బ్రిటిషు అధికారులు ఖండించారుగాని, ఆ ఖండనలు నమ్మడానికి వీల్లేదని వాటి ముఖంచూస్తేనే తెలుస్తోంది. బ్రిటిషువారు తమ ప్రకటనలో తాము సయిద్ రేవునుంచి సైన్యాలు ఉపసంహరించేటప్పుడు నిజమని, ఫ్రెంచివారు తాము ఏమి చేయదలచుకుంటే, అది చేసుకోవచ్చునని వుంది. ఈ మాట అసలు జరిగిన తంతునుబట్టి ఇస్తున్నది. బ్రిటిషువారు గనుక కలిసివస్తే సూయజ్ కాల్వ ప్రాంతాన్నంతా ఆక్రమించుకోవాలనే ఫ్రెంచివారు ఆలోచించారు. అందుకు వారు వేసిన ఎత్తు ఇల్లా వుంది. ముందు యుద్ధవిరమణ పరిహారాలు వున్న ఈ జిప్టు సైన్యాలను రెచ్చగొట్టడం; తర్వాత యుద్ధవిరమణ సంధిని ఈజిప్టు భంగం చేసింది కాబట్టి యుద్ధాన్ని ప్రారంభిస్తున్నామని ముందుకుపోవడం; ఇదీ ఎత్తు. కాని ఇది పారలేదు.

ఇక ఈజిప్టులో ఆంగ్లో-ఫ్రెంచి దురాక్రమణను బ్రిటిష్ పార్లమెంటు ఎగువసభలో ఎయిర్ మార్షల్ లార్డ్ టెడ్డర్ ఖండిస్తూ మాట్లాడారు. ఈజిప్టు మీద దాడిచేసి బ్రిటిష్ ప్రభుత్వం తన బుద్ధి తక్కువతనాన్ని లోకం అంతటి ముందు ప్రదర్శించుకున్నది అన్నారు. "మన ప్రభుత్వానికి బుద్ధి ఇంతగా ఎందుకు మందగించిందో నాకు అర్థం కావడంలేదు. ఈ పని చెయ్యడంవల్ల జగత్తులో చీలికలు ఏర్పడ్డాయి. ప్రపంచంలో మనం అంటే అసహ్యభావం పెరిగిపోయింది" అన్నారు.

కౌన్సిల్ సభలో నేడు సూయజ్ కాల్వను బాగుచెయ్యడాన్ని గురించి కొన్ని ప్రశ్నలు రాగా తాత్కాలిక ప్రధానమంత్రి శ్రీ ఆర్. ఎ. బట్లరు "మన నావికులు లేకుండా మన నౌకలను అక్కడ ఉపయోగించనీయం" అన్నారు. అందుకు టోరీలు బాగా సంతోషించారు. కాని ఈజిప్టులో ఈ నౌకల అవసరాన్నిగూర్చిన పెద్ద శాపత్రయం ఏమీ కన్పించడంలేదు. సూయజ్ కాలువ అధికారవర్గం వారే సమితి సహాయంతో ఈ కాల్వను బాగుచేస్తారని, ఇందుకు ఇంకొకరి సహాయం అవసరమని ఆ అధికార వర్గం మేనేజింగ్ డైరెక్టరు శ్రీ మహ్మద్ యూనిస్ నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ వివరించారు. ఈ కాలువను బాగుచేయగల సాంకేతిక నైపుణ్యం ఈజిప్టుకు వుంది అన్నారు.

ఈజిప్టులో విదేశీ కుట్రదారులు

1553 మంది నిర్బంధం

జకార్తా, డిసెంబరు 18: ఈ 1553 బ్రిటిష్‌వ్యక్తులు, ఫ్రెంచివారు యూదులు ప్రభుత్వ నిర్బంధంలో వున్నారనీ, దేశక్షేమానికి భంగకరంగా ప్రవర్తించి నందువల్ల నే వీరిని ఇట్లా చేయవలసి వచ్చిందని ఈజిప్టు విదేశాంగమంత్రి డా॥ ఫౌజీ నేడు ప్రకటించారు.

ఇందులో యూదులు 182 మంది మాత్రమేనని, వీరు ఈ జిప్టు పౌరులు గూడా కారని, వీరికి ఏదేశంలోనైనా ఆశ్రయం లభిస్తుందేమో చూడవలసిందిగా గూడా తమప్రభుత్వం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘాన్ని కోరిందని గూడా ఆయన ఈ సందర్భంలోవివరించారు.

ఈజిప్టులో ఫ్రెంచివారిని, బ్రిటిష్ వారిని, ఏమో బాధలు పెడుతున్నారనీ కొన్ని దేశాలు హడావిడిగా వున్న ప్రచారంలో వున్న బండారాన్ని బయట పెట్టడానికే తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు డా॥ ఫౌజీ స్పష్టంచేశారు. ఈజిప్టులో 11 వేలమంది బ్రిటిష్‌వారు వున్నారు. 7 వేలమంది ఫ్రెంచివారు వున్నారు. 66 వేలమంది యూదులు వున్నారు. వీరిలో 742 మంది ఫ్రెంచివారిని, 718 మంది ఇంగ్లీషువారిని, 120 మంది యూదులను మాత్రమే నిర్బంధంలో వుంచాము. ఈజిప్టులో వుంటున్న బ్రిటన్‌లనుగాని, ఫ్రెంచివారిని గాని యూదులనుగాని ప్రజలనుగాని, ప్రభుత్వంగాని ఏమీ చెయ్యలేదు. వాళ్లి ఆస్తులను వశం చేసుకోలేదు. సద్భావన ఏర్పడిన వారు కొనదగల పని ఏమీ మేము చెయ్యలేదు అన్నారు.

అయితే బ్రిటిషువారుమాత్రం తమ ప్రచార ధోరణిని వదలలేదు. సమితి కార్యదర్శికి ఈజిప్టు చెప్పిన మాటలు తమకు ఏమీ సద్భావలేదని, పాటల్లో సహకారభావం ఏమాత్రం లేదని, పైగా విరోధలక్షణం గలదిగా వున్నాయని పూర్వపు ప్రచారాన్నే జరిగిస్తున్నారు.

ఇండోనేషియాలో కొందరు సైనికాధికార్లు

జకార్తా, డిశంబరు 18: ఇద్దరు కర్నళ్లను, ముగ్గురు మేజర్లను, ముగ్గురు కేప్టెన్‌లను, ఆర్గురు లెఫ్టినెంట్లను ఇండోనేషియా ప్రభుత్వం తమ ఇండియాలో పదోధరచేసింది.

వీరు ఇండోనేషియా డా॥ అలీ కాస్త్రామిలో ఖోమ్ ప్రభుత్వాన్ని పడగొట్టి అధికారాన్ని కైవశం చేసుకోడానికి ప్రయత్నించి విఫలులైనారు.

ఈ విషయాన్ని ప్రధానమంత్రి డా॥ అలీ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

ఈ తిరుగుబాటు లేవదీసిన లెఫ్టినెంట్ కర్నల్ లూ బిస్ పారిపోయాడు. ఆయన అనుచరులలో పైవారిని అరెస్టులోవుంచి, తక్కినవారిని మారుమూలలకు బదిలీచేశారు. ఇట్లా బదిలీ అయినవారిలో ఒక లెఫ్టినెంట్ కర్నల్, ఇద్దరు మేజర్లు, పలురు కేప్టెన్‌లు, పల్లురు లెఫ్టినెంట్‌లు వున్నారు.

ఈ విషయాలను అన్నింటి చెప్పిన డా॥ అలీ "మనరాజ్యం వ్యవహారం ఇంకా అంతగా బాగుపడలేదు" అన్నారు.

వ్యవసాయ ఉత్పత్తి

పరిశోధక కేంద్రాల స్థాపన

న్యూఢిల్లీ, డిశంబరు 18: ద్వితీయ ప్రణాళికలో వ్యవసాయ ఉత్పత్తి లక్ష్యాన్ని వృద్ధిచేయటానికి నిర్ణయం జరిగిందని చెప్తూ, వ్యవసాయరంగంలో జిల్లావ్యాప్తంగా పరిశోధక కేంద్రాలను నెలకొల్పటం జరుగుతుందని ప్రణాళికాశాఖ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర, ప్రాంతీయ కేంద్రాలుగా యీ పరిశోధక సంస్థల నిర్మాణం జరుగుతుందని వివరించారు.

లెర్న్, డిశెం 18: స్విట్జర్‌లాండు అధ్యక్షుడుగా శ్రీ హాన్స్ స్టూయిలీ ఎన్నిక అయినారు.

అట్లాంటిక్ కూటరాజ్యాలు

పేచీలు తీర్చుకు కొత్త ఏర్పాటు

పారిస్, డిసెంబరు 13: అట్లాంటిక్ కూటమిలోని రాజ్యాలమధ్య ఎటువంటి తగాదాలు వచ్చినా ముందు ఆ కూటమిలో వాటిని పరిష్కరించుకోవడానికి ప్రయత్నం చేసి, ఆ అనంతరం సమితికి పంపడం ఉచితం అని ఒక ఏర్పాటును ఈ కూటరాజ్యాలు చేసుకున్నాయి.

అంతేకాక ఈ కూటమి తరఫున ఒక రాజకీయ సలహాసంఘాన్ని ఏర్పాటు చేయడానికి గూడా సర్వసభ్యసంఘం నేడు నిర్ణయించింది. ఈ సలహాసంఘం కూటమి కార్యవర్గంగా పనిచేస్తుంది. అయితే అవసరం అంటూ వచ్చినప్పుడు ఏ రాజ్యానికి అరాజ్యం స్వతంత్రంగా వ్యవహరించుకోగల అధికారం గూడా ఈ ఏర్పాటులో వుంది. ఇందుకు అమెరికా గూడా అమోదించింది. తిక్కినవారు గూడా అమోదించారు. అయితే ఇది అమెరికా విలువకోసం ఏర్పడింది. ప్రపంచంలో 44 దేశాలతో అమెరికా ఇటువంటి సైనిక కుంపటిలాలను ఏర్పాటు చేసుకొనివుంది. ఏవని చెయ్యాలన్నా ఇతరులందరి ఆలోచించి ఎక్కడి చెయ్యగలను అని ఈ విలను ఇందులో అమెరికా ఏర్పాటుచేసుకుంది.

అట్లాంటిక్ కూటమి రాజ్యాలలో తగాదాలవస్తే, మధ్యవర్తిత్వం జరిపే అధికారాన్ని, పరిష్కార మార్గాలను సూచించే అధికారాన్ని యీ సంఘం కార్యదర్శికి ఇచ్చారు. ఇప్పుడు యీ కార్యదర్శి పదవిలో బ్రిటన్ తాలూకు లార్డ్ ఇస్మే వున్నారు. త్వరలో నే పెర్డియంతాలూకు శ్రీ హెన్రీస్పాక్ను ఈ పదవికి నియమించగలరని తెలుస్తున్నది. ఈయనకు ఈ పదవిని ఇవ్వడం కోసమే ఈ అధికారాలను పెంచినట్లు అట్లు పెంచితేనే తానా పదవిని పుచ్చుకుంటానని ఆయన అన్నట్లు గూడా తెలుస్తున్నది.

ఇక తూర్పు ఐరోపా దేశాల విషయంలో గూడా పాశ్చాత్య రాజ్యాల అవకతవకలు గురించి సభలో కొంత చర్చ జరిగింది. పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి శ్రీ బ్రెంటానో ఈ అవకతవకలు జరగటం మంచిదే అయినా, తొలిరోజుల్లో కొంత తటపటాయింపు ఆడటం తగదని హెచ్చరించారు. అటు పరద

కేంద్రఉన్నతఉద్యోగ బృందం

భారతప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిసెంబరు 12: కేంద్రంలో పనిచేయడానికి గాను ఉన్నత ఉద్యోగుల బృందం ఒకటి ఏర్పరచడానికి భారతప్రభుత్వం నిశ్చయించినది. సివిల్ సర్వీసు ఉద్యోగులలో నుంచి కొందరిని ఎన్నుకుని, వారితో కేంద్ర ఉద్యోగుల బృందం ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఆడిట్, అకౌంటు సర్వీసుల ఉన్నత ఉద్యోగులు విషయంలోనే కేంద్ర ఉన్నత ఉద్యోగుల బృందం లోనివారిని, వారు కేంద్రంలో పని చేసే కాలపరిమితి ముగిసిన తరువాత వారి వారి శాఖలకు తిరిగి పంపడం జరుగదు. ఆర్థికశాఖ ఉద్యోగులవలె వీరు కూడా కేంద్ర ప్రభుత్వంపద్దనే వేతనాలు తీసుకుంటూ కేంద్రంలోనే పనిచేస్తూ ఉంటారు.

వారు ఆయాశాఖలలో గడించు కున్న అనుభవం వృథా పోకుండాను, వారు నిర్వహించే కార్యక్రమాలను కొత్తవారికి అప్పగించడంవల్ల కలిగే ఇబ్బందులు లేకుండా చేయడానికి ఈ నిర్ణయం తీసుకొనడమైనది.

కేంద్ర ఉన్నత ఉద్యోగ బృందానికి ఉద్యోగులను ఎన్నుకునే కార్యక్రమం ప్రస్తుతం కొనసాగుతున్నది.



LESS THAN HALF PRICE
FOR 15 DAYS MORE
ALL WATCHES MADE BY
FAMOUS FACTORIES
EACH GTD. 10 YEARS

FREE—One Wrist Watch on purchase of 3 Wrist Watches at a time, one Pocket Watch on 2 Wrist Watches & one Fountain-pen on purchase of one Wrist Watch.

POCKET WATCH 26/- 11/-
REDIUM POCKET WATCH 27/- 13/-
GERMANY TIME PEACE 36/- 13/-
SUPERIOR ALARM 52/- 15/-

NO. 994 SIZE 9¾"
21 JLS WATER PROOF CHROME 74/- 36/-
21 JEWELS " ROLD GOLD 84/- 39/-
15 JEWELS WATER PROOF 65/- 32/-

NO. 995 SIZE 8 3/4"
21 JLS. WATERPROOF CHROME 84/- 38/-
21 JEWELS " ROLD GOLD 94/- 44/-
17 JEWELS WATERPROOF 74/- 35/-

NO. 996 SIZE 7¾"
15 JEWELS ROLD GOLD 84/- 33/-
15 JEWELS " 10 MICRONS 78/- 36/-

NO. 200 SIZE 7¾"
15 JEWELS ROLD GOLD 64/- 32/-
15 JEWELS " 10 MICRONS 72/- 35/-

NO. 199 SIZE 10½"
5 JEWELS ROLDGOLD 44/- 19/-
15 JEWELS ROLDGOLD 66/- 28/-

H. DAVID & CO.
POST BOX No 11424. CALCUTTA

Printed and Published for Nageswara Rao Publishers (private) Ltd. by S. Kadha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St. Madras-1. Editor: S. Sankara Narayana.

కాశ్మీరుకు సమితి సేన

ప్రసక్తే అనవసరంఅని నెహ్రూ భావం

న్యూఢిల్లీ, డిశంబరు13:భారతదేశాంతర్భాగమైన కాశ్మీరుకు ఏ పరాయి సైన్యమూ రావాలనే ప్రసక్తికి చోటే లేదని శ్రీ నెహ్రూ లోక్ సభలో ప్రశ్నల సమయంలో చెప్పారు.

కాశ్మీరులో పాక్ ఆక్రమిత ప్రాంతంలో పాక్ సైన్యాలకు బదులు సమితి సైన్యం వస్తే తమకు అభ్యంతరం ఉండదని పాక్ విదేశాంగ మంత్రి చెప్పిన మాటలను శ్రీ గురుపాదస్వామి గుర్తుకు తెచ్చారు.

శ్రీ నెహ్రూ దీనికి జవాబిస్తూ, 1948 ఆగస్టు 19 న అనగా సమితి తటస్థ సైన్యం ఏదైనా కాశ్మీరు పంపకూడదనాని సంధిసంఘాన్ని పాకిస్తాన్ వాకబు చేసిందని చెప్పారు. అటువంటి దేదీ ఆలోచనలో లేదని అప్పుడు సమితి సంఘమే పాకిస్తాన్‌కు జవాబిచ్చింది.

కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణం కూడదంటూ ఢిల్లీలో కొన్ని ప్రచార పత్రాలు ప్రచురితమైనమాట ఒక పక్షపాతి శ్రీ నెహ్రూకు గుర్తుకు తెచ్చాడు.

మనది ప్రజాస్వామ్యం కాబట్టి కొందరు మూర్ఖవాదాలు చేసూ వుంటేనూ, ఆక్షేపణకరంగా వ్యవహరిస్తూ వుంటేనూ, భరించి ఊరుకోవలసి వస్తుంది అని శ్రీ నెహ్రూ అన్నారు.

కాశ్మీర్ విధిజన ప్రకారం సమస్య పరిష్కారానికి ఒప్పుకోడానికి ఇది వరలో సిద్ధపడిన ప్రకారం ఇప్పుడూ సిద్ధంగా ఉన్నారా అని శ్రీ కామత్ అడిగారు. అదంతా అందుకు సంబంధించిన వారు అడగవలసిన ప్రశ్నఅని శ్రీ నెహ్రూ అన్నారు.

ఢిల్లీలో కొన్నిచోట్ల గోడలపై "కాశ్మీరు జమ్మూ రాజ్యాంగం ప్రజాస్వామ్యవిహీనం కాదని" కాగితాలు అంటించారు. ఇవి పాకిస్తాన్ ప్రోద్బలంపై కొందరు చేస్తున్న పనులు అని శ్రీ నెహ్రూ అన్నారు.

హంగరీలో విప్లవ ప్రతిక్రియలు, అభ్యుదయనిరోధకుల ప్రమేయం లేకపోలేదని శ్రీ నెహ్రూ అన్నారు. కాని అది చాలా స్వల్పమే. అక్కడి ప్రారంభమైనది విద్యార్థి జాతీయోద్యమం అన్నారు. అందులో కార్మికులు విద్యార్థులుఅనేకులు పాల్గొన్నారు

రష్యన్ సైన్యం మొదటబుడాపెస్టు నుంచి వెళిపోయి, తరువాత తిరిగి వచ్చినప్పుడు పెద్ద సైన్యం వచ్చిందని శ్రీ నెహ్రూ చెప్పారు. ఆ తరవాతనే ఆ నగరంలో అత్యంత విషాదకరమైన సంఘటనలు సంభవించాయి.

ఆ తరవాత పోరాటం జరగలేదన్నారు. ఇప్పుడూ జరగడంలేదు. ఇప్పుడు శాంతియుత సత్యాగ్రహం మాత్రమే జరుగుతున్నది.

భారత రాయబారులు ఇద్దరూ ప్రధాని శ్రీ కాదార్‌తోనూ ఇతర మంత్రులతోనూ దీర్ఘ చర్చలు జరిపారు.

సమితి కార్యదర్శి హంగరీ రావడానికి వారికి అభ్యంతరం లేదని భారత రాయబారులకు హంగరీ ప్రధాని చెప్పారు. అయితే వెంటనే కాకుండా తరువాత రావచ్చునన్నారు.

అమెరికా సహాయం

మారటం మంచిదని కూపర్ హితవు

వాషింగ్టన్, డిశంబరు 15: భారతదేశానికి అమెరికా పొలుపారీ సహాయాన్నిగాక, దీర్ఘకాలికమైన పద్ధతిని సహాయం చెయ్యాలని శ్రీ జాన్ షెర్మన్ కూపర్ నిన్న అమెరికా సెనెట్ ఉపసంఘంలో మాట్లాడుతూ అన్నారు.

"ఇప్పుడు అమెరికా చేస్తున్న సహాయం ఎందుకు పనికిరాని పద్ధతిలో సాగుతోంది. అందువల ఫలవంతంగా పని చెయ్యడంలేదు. యీ పద్ధతిని మార్చుకుంటే మంచిది" అన్నారు.

అమెరికా సరిగ్గా సహాయంచెయ్యక పోవడంవల్ల భారతదేశం ఉక్కును ఇంకో దేశంలో కొనుక్కోవలసి వచ్చిన సంగతిని గమనించవలసిందని, అంతేగాక భారతీయులకు సాంకేతిక శిక్షణ ఇవ్వడంలో కూడా అమెరికా ఐనదీయ కూడదని, భారతదేశంలో రష్యా సహాయం జనాభా వారికి వచ్చడానికి కారణం వారు సహాయం చెయ్యడమేగాక, శిక్షణకూడా ఇస్తూ వుండటమేనని కూడా గుర్తు వుంచుకోవలసిందని ఆయన ఈ సంఘాన్ని కోరారు.

భారతదేశంలోను, ఇతర ఆసియా దేశాలలోను ప్రజాస్వామ్యం యొక్క భవిష్యత్తు అంతా భారతదేశం అమలు పరుస్తున్న ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మీద ఆధారపడివున్నదని శ్రీ కూపర్ నిశ్చయించేశారు. ఇది విఫలం అయితే ఆసియాలో ప్రజాస్వామ్యం అంతరించి పోతేనన్నారు. అయితే భారతదేశం ధైర్యము, సాహసం కల దేశం. వారు ఏ విధంగానైనా సరే ఆ ప్రణాళికను అమలుజరుపుతీరుతారు. ఈ మహాకార్యంలో అమెరికా తోడ్పడితే నంతో విస్తారం. అమెరికా తాను చేయగల సహాయాన్నంతా చేయాలి అన్నారు.

ఈజిప్టుకు సహాయాలు

అమెరికా కొంతే చేస్తుందని తృప్తి

లండన్, డిశంబరు 12: ఈజిప్టుపై తాను ఆంగ్లో-ఫ్రెంచి దురాక్రమణకు పూర్వం చేస్తున్న ప్లేగాని, అంతకంటే ఎక్కువ సహాయం చెయ్యనని, అధ్యక్షుడు శ్రీ నాసర్ దేశాభ్యుదయం కోసం చేస్తున్న ప్రయత్నాలకు ఎంతమాత్రం సహాయం చెయ్యనని అమెరికా మాట ఇచ్చిందని బ్రిటిష్ విదేశాంగశాఖ మంత్రి లార్డ్ రీడింగ్ నేడు బ్రిటిష్ ప్రభువుల సభలో ప్రకటించారు.

పశ్చిమ ఆసియాలో పరిస్థితులు బాగుపడగానే అమెరికా శ్రీ నాసర్‌ను ఆర్థికంగా బలపరుస్తుందన్న ప్రచారం ఒకటి ప్రారంభం అయింది. అది నిజం కాదు అని ఆయన చెప్పారు.

పోతే ఇప్పుడు బ్రిటన్ ఇక ఈజిప్టు విషయమై రెండు తీగాదాలను రాకొల్పుతున్నది. (1) ఈజిప్టులో వున్న బ్రిటిష్, ఫ్రెంచి, ఇజ్రాయిల్ పౌరులను శ్రీ నాసర్ వెళ్లకొడుతున్నాడని: అక్కడ ఆయన్ను అరికట్టాలని, (2) సూయజ్ కాలువను బాగుచేయడం తమ నౌకలను అనుమతించాడాలని.

ఇందులో మొదటి తీగాదాకు అమెరికాకూడా మద్దతు ఇస్తున్నది కెయిరోలోని అమెరికా రాయబారికి, శ్రీ నాసర్‌ను కలుసుకొని ఈ విషయమై అమెరికా అయిష్టాన్ని తెలుయజేయవలసిందని ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తున్నది. శ్రీ నాసర్ చేస్తున్నాడని విన్పిస్తున్న ఈ పనిని ప్రపంచం అంతా అసహ్యించుకుంటున్నదని చెప్పమని అమెరికా ప్రభుత్వం ఈ తమ రాయబారిని కోరినట్లు తెలుస్తున్నది. ఇక బ్రిటన్ ఈ సంగతి: గూర్చి సమితిలోనే ఫిర్యాదుచెయ్యడానికి ఆలోచిస్తున్నది. సమితిలోని బ్రిటిష్ ప్రతినిధి సర్ డిక్సన్ ఇందుకు సంబంధించిన ఒక ఉత్తరాన్నిగూడా సమితి కార్యదర్శికి ఇచ్చారు.

విద్యాసంస్థల స్వాధీనం చట్టం

రాష్ట్రపతి ఆమోదం

ఢిల్లీ, డిసెంబరు 12: ఆంధ్ర ప్రభుత్వం 1956 లో అమలుజరిపిన విద్యాసంస్థల స్వాధీనం బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. ఈ చట్టంప్రకారం ప్రజాధ్యక్షన్నతిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని విద్యాసంస్థల యజమానులకు ప్రభుత్వం కొంత పరిహారం చెల్లించి ఆయా సంస్థలను స్వాధీనం చేసుకోవచ్చు. వాటి గుర్తింపును ఉపసంహరించవచ్చు. విద్యాసంస్థలన్నింటిలో విద్యాపాటవాన్ని పటిష్ఠపరచి స్థాయికి తీసుకువచ్చేందుకు ఆంధ్ర ప్రభుత్వం ఈ బిల్లును సంకల్పించింది. అటువంటి విద్యాసంస్థల చరిత్రరాస్తులను స్వాధీనం చేసుకునే అధికారం కూడా ఈ బిల్లు వసుపరించి ఆంధ్ర ప్రభుత్వానికి ఉన్నది.

శాస్త్రీయ సంగీతం చెవికి ఎక్కదు!

న్యూఢిల్లీ, డిశంబర్ 12: మిక్కిలి ఉన్నతశ్రేణికి చెందిన భారతీయ శాస్త్రీయ సంగీతాన్ని ఆనందించలేనపుడు అయితే కథాకలి కరిళి నృత్య నాటిక-మాత్రం యిప్పుడిప్పుడు ప్రీతిపాత్రం అవుతున్నదనీ ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పారు.

వార్సా, డిశంబరు 13: రష్యాతో కలసి పోలండు సన్నిహితంగా పనిచేయవలసివున్నదని, తాము అట్లాగే పని చేస్తామని పోలండు కమ్యూనిస్టుపార్టీ ప్రధానాయకుడు శ్రీ గోములకా, ఇంకా ఇతర నాయకులుగూడా నేడు ఒక ప్రకటన చేశారు.

తిరుపతిలో పాలిటెక్నిక్

ప్రారంభం

తిరుపతి, డిశంబరు 13: వచ్చే సంవత్సరం నుంచి తిరుపతిలో పాలిటెక్నిక్ పాఠశాల ప్రారంభ అవుతుంది.

రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ సి. వి. డి. మూర్తి పాలిటెక్నిక్ పాఠశాల నెలకొల్పడానికి తగిన భవనం నిర్ణయించడానికి ఇక్కడి భవనాలు, స్థలాలు పరిశీలించారు.

శ్రీ మూర్తి ఈరోజున శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టరు ఎస్. గోవిందరాజులు నాయుడును కలుసుకొన్నారు.

కడప పురపాలకసంఘం

శ్రద్ధాంజలి

కడప, డిసెంబరు 12: కడప పురపాలక సంఘం క్రిందటి శనివారం సమావేశమై డాక్టర్ అంబేద్కర్ మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించింది. ఉపాధ్యక్షుడు శ్రీ జె రామచంద్రరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. సంతాప తీర్మానాన్ని నిమ్నజాతుల ప్రతినిధి పురపాలక సంఘ సభ్యుడు అయిన శ్రీ వై. పెంచలయ్య ప్రతిపాదించారు (స్వ. వి.)

కంపెనీ చట్ట సలహా సంఘం

హైదరాబాదులో పరిశీలన

హైదరాబాదు, డిసెంబరు 13: కంపెనీ చట్ట సలహాసంఘం అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న, ఇవాళ నగరంలోని వివిధ పారిశ్రామిక సంస్థలను చూశారు. వారి వెంట పరిశ్రమల శాఖ సంయుక్త డైరెక్టరు శ్రీ ఆర్. వి. రావు, జాయింటుస్టాక్ కంపెనీల రిజిస్ట్రార్ శ్రీ కృష్ణమూర్తి ఉన్నారు.

శ్రీ విశ్వనాథం నిన్న ముందు ప్రాగా యంత్ర పరిశ్రమల సంస్థను చూచారు. దీన్ని స్థాపించి దాదాపు పది సంవత్సరాలైనా గత ఒకటి రెండు సంవత్సరాలనుంచి మాత్రమే లాభదాయకంగా ఉన్నది. కేంద్రప్రభుత్వం ద్వితీయ పంచవర్షప్రణాళికా కాలంలో దీనిని అభివృద్ధి పరిచే నిమిత్తం 75 లక్షల రూపాయలు కేటాయించారు. తరువాతి శ్రీ విశ్వనాథం సనత్ నగరంలో ఇనప పెట్టెలు, కుర్చీలు, ఇతర పరికరాలు తయారుచేసే "హైదరాబాదు అల్వీన్ మెటల్ వర్క్స్" అనే సంస్థను చూచారు. ఈ సంస్థలో ఇప్పుడు 2 లక్షల పిట్ట పెట్టెలు తయారుచేస్తున్నారు. గత ఎన్నికలలో 8½ లక్షల పెట్టెలు ఇక్కడే తయారయ్యాయి. సంస్థలో ప్రభుత్వానికి వాటా ఉన్నా ప్రస్తుతం లాభసాటిగా లేదని శ్రీ విశ్వనాథం తెల్పారు. తరువాతి ఆయన పక్కనే ఉన్న ఆస్ బెస్టాస్ కంపెనీని సందర్శించారు. దీనిలోకూడా ప్రభుత్వానికి వాటా లున్నాయి. కానీ ఇది నష్టంతోనే నడుస్తోంది. ఇక్కడ రెండు లక్షల రూపాయల విలువగల రాతివార రెండు మూడు ఏళ్ళక్రితం కొన్నది ఎందుకూ కొరగాకుండా ఉన్నదట. సంస్థ లాభసాటిగా నడవాలంటే ముడిసరుకు విదేశాలనుంచిగాక, కడపనుంచి తెప్పించేందుకు ఏర్పాటు చెయ్యాలని అధికారులు శ్రీ విశ్వనాథానికి విన్నవించారు.

ఆపైన శ్రీ విశ్వనాథం నూలుమిల్లులలో ఉపయోగపడే "బాబిన్స్" అనే పరికరాలను తయారు చేసే "స్వస్తిక్ బాబిన్స్" కర్మాగారాన్ని తిరిగి చేశారు. ఇవి తయారుచెయ్యటానికి అవసరమైన కర్రజపాను నుంచి తెప్పిస్తున్నామనీ, మన అడవులనుంచి తెప్పించిన కర్ర ఏకాలంనాటిదో స్పష్టంగా తెలియనందువల 50 వేల రూపాయల నష్టం వచ్చిందనీ, ఇప్పుడు మళ్లీ లాభం వచ్చే సూచనలు కనుపిస్తున్నాయనీ సంస్థ పాలకవర్గం తెల్పింది. మన అడవులలోని కర్రకనక ఈసంస్థకు ఉపయోగపడేటట్లు చేస్తే బాగా లాభం రావచ్చునట.

శ్రీ విశ్వనాథం తరువాతి "హైదరాబాదు కెమికల్స్ అండ్ ఫార్మాసూటికల్స్" అనేసంస్థనూ, "హైదరాబాదు కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్" అనే సంస్థనూ చూచారు. ఈసంస్థలు అధిక ప్రభుత్వ సహాయాన్ని అర్థించాయి.

హైదరాబాదులో ప్రభుత్వ వాటా ఉన్న సంస్థలు మొత్తం మీద లాభసాటిగా నడవకపోవడానికి కలకారణాలు తెలుసుకోవటానికి శ్రీ విశ్వనాథం యత్నించారు. ఆయన ఆయా సంస్థల ఆదాయవ్యయాలను, లాభనష్టాలనూ విచారించారు.

ఇవాళ శ్రీ విశ్వనాథం అగ్గిపెట్టెల కర్మాగారాన్నీ, సహకార చేనేత వస్త్రాలయాలనూ చూచారు. మొన్న పచిలాలయాన్నీ, మంత్రులనూ, పన్నువ్యాయస్థానాన్నీ, న్యాయమూర్తులనూ సందర్శించారు. శ్రీ విశ్వనాథం నిన్న శాసనసభా కార్యాలయాన్ని కూడా చూచారు. శాసనసభ కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి ఆయనకు స్వాగతం చెప్పారు. రాత్రి దత్తరాజయోగాశ్రమాన్ని సందర్శించగా వారికి అక్కడ శ్రీ పాడు శ్రీనివాసశాస్త్రి స్వాగతమిచ్చారు.

ట్రిబ్యూనల్ తీర్పు

960 గనులలో అమలు

న్యూఢిల్లీ, డిశంబరు 13: భారత పారిశ్రామిక అప్పీళ్ళ విచారణ సంఘ తీర్పును (గనుల వివాదాలు) దేశంలోని 960 గనుల సంస్థలు అమలుజరిపాయని కార్మికమంత్రి శ్రీ ఖండూభాయ్ దేశాయ్ లోక్‌సభలో చెప్పారు.

బ్రిటిష్ సోవియట్ నిపార్సుల వైవిధ్యం

ఇటీవల భారతదేశంలో పర్యటించిన బ్రిటిష్ భారీ పరిశ్రమల ప్రతినిధివర్గం భారీ ఇంజనీరింగ్ పరిశ్రమకు దేశంలో శక్తిని (కెపాసిటీ) పెంపొందించవలసినదిగా సిఫార్సు చేసిందనీ, అయితే సోవియట్ నిపుణులు, భారీ యంత్ర నిర్మాణ ఫ్యాక్టరీ స్థాపనను సూచించారనీ, భారీపరిశ్రమల మంత్రి శ్రీ యమ్. యమ్. షా లోక్ సభలో చెప్పారు.

శరణార్థుల ఆస్తులు

న్యూఢిల్లీ, డిశంబరు 13: శరణార్థుల ఆస్తిపాస్తుల, ఆజమాయిషీ నిర్వాసుల పరిహారం, పునరావాసాలకు సంబంధించిన రెండు బిల్లులను రాజ్యసభ ఆమోదించింది.

హైదరాబాదు, డిశంబరు 13: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మికశాఖ కమీషనరు ఉద్యోగంలో శ్రీ ఎ. రామమూర్తి ఈనెల 4 న చేరారు.

నాయీబ్రాహ్మణులకు ప్రోత్సాహం

ప్రభుత్వానికి రాష్ట్రసంఘం వినతి

ఏలూరు, డిసెంబరు 9: ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘం శ్రీ పొన్నాడ వెంకటాద్రి అధ్యక్షతన ఈనెల 4 న సమావేశమై వెనుకబడిన జాతుల స్థితిగతులగురించి కాకినాడ కలెక్టర్ సమర్పించిన నివేదికను అమలుపరచాలని కోరుతూ తీర్మానించారు.

నాయీ బ్రాహ్మణుల వృత్తికి తగు ప్రోత్సాహమివ్వేందుకు రు 250 అప్పుగాను, రూ 250 గ్రాంటుగాను వివిధ కార్యక్రమాలకు మంజూరు చేయాలని విజ్ఞప్తిచేశారు. దేవస్థానాల పాలకవర్గాలలో తగు ప్రాతినిధ్యం యివ్వాలని మంత్రివర్గంలో కూడా వెనుకబడిన జాతులకు ప్రాతినిధ్యం ఇప్పించాలని కోరారు. సంగీత విద్యార్థులకు పాఠశాలలు నిర్మించి భోజన వసతులు కల్పించాలని విజ్ఞప్తిచేశారు.

ప్రాక్పశ్చిమ రీతులలో భేదాలు

గోపాలరెడ్డి వివరణ

విశాఖపట్టణం, డిసెంబరు 9: ఈవాడు పశ్చిమ దేశాలు ఒకరిపక్షాన నొకరు కోయడానికి సిద్ధంగా ఉన్నాయి. కానీ బౌద్ధమతం పుచ్చుకున్న జపాన్, చైనా దేశాలు ఎంత ప్రశాంతంగా వున్నాయి! దీనినిబట్టి ప్రజల నడవడి, మనస్తత్వం, ఆయా దేశాల తీరులను నిర్ణయిస్తాయనడంలో సందేహం లేదు." అని ఆంధ్ర విశ్వకళాపరిషత్తు ప్రో-చాన్సెలర్ తెలజవాడ గోపాలరెడ్డి నిన్న పాయంత్రము వివిధమతాల బోధనల పరిశీలన సంఘంలో ప్రసంగిస్తూ అన్నారు. శ్రీ కె రంగధామరావు అధ్యక్షతన వహించారు. శ్రీ సచ్చిదానందమూర్తి సంఘ కార్యక్రమాలను, చరిత్ర వివరించారు.

శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ యీ సంఘం స్థాపించడంలో ఎంతో సహాయపడ్డారని తెలిపారు.

విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు మాట్లాడుతూ రాజకీయాలు, విద్య, తదితర కార్యక్రమాలు ఆలా వుంచి సత్యాన్వేషణకు కృషి ప్రారంభం కావడం ముదావహమన్నారు. ప్రాక్పశ్చిమాలు రేపు సన్నిహితం కావలసి వుందన్నారు. శాస్త్రీయ విజ్ఞానం ఎక్కువగా పశ్చిమ దేశాలలో పెంపొందితే, ఆధ్యాత్మిక, నైతిక విలువలు బోధించే బాధ్యత తూర్పుదేశాలు స్వీకరించాయన్నారు. ప్రపంచ శాంతికి, సాంస్కృతిక సంబంధాలు పెంపొందించు కోవడానికి ఇది ముఖ్యమన్నారు. గాంధీజీ, తిలక్, సమిష్టిశ్రేయస్సుకు ఎలా కృషి చేశారో చెప్పారు.

శ్రీ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ మానవజాతి ఇంకా అంధకారంలో కొట్టుమిట్లాడుతున్న దన్నారు. ఆత్మపరిశోధన ప్రతివానికీ అవసరమన్నారు. క్రైస్తవం స్వీకరించిన పాశ్చాత్య రాజ్యాలు ఒకరి గొంతుక లొకరు వరకడానికి సిద్ధంగా వుండగా, బౌద్ధం అవలంబించే జపాన్, చైనాలు ఎంతో ప్రశాంతంగా ఉండటం గమనిందతగిన దన్నారు. ఆ ప్రజల నడవడి, మనస్తత్వం, నైతికసూత్రాలు అందుకు కారణమన్నారు. భగవంతునికై అన్వేషణలో తేలా ఒకదారి వెతుకుతారని అన్నిమతాలు సత్యాన్నే బోధిస్తున్నాయని చెప్పారు.

రత్తకన్నలో గ్రామ నాయకుల శిక్షణ

శ్రీకాకుళం, డిసెంబరు 10: ఇటీవల ఇచ్ఛాపురం [illegible] వృద్ధి శాఖ అధ్వర్యాన రత్తకన్నలో గ్రామనాయకుల శిక్షణశిబిరానికి చెక్కలి స్పెషల్ డిప్యూటీ కలెక్టరు శ్రీ యస్. వెంకన్న ప్రారంభోత్సవం చేశారు. 18 గ్రామములనుండి 45 మంది శిబిరంలో చేరారు. జపాన్ పరిపాలన పద్ధతులు, వ్యవసాయం ఆరోగ్యం, రహదార్ల నిర్మాణం, వయోజనవిద్య, పౌంఫిక విద్య, కుటీర పరిశ్రమలుగురించి పలువురు ఉద్బోధించారు. ముగింపు రోజున శ్రీ యం. వి. యస్. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ప్రమాణపత్ర విరణోత్సవం జరిగింది.

జిల్లా పశువైద్యాధికారి పశుసంపదాభివృద్ధి గురించి, హైదరాబాదు ప్రాంతీయ ప్రచారోద్యోగి, ఇచ్ఛాపురం బ్లాక్ అభివృద్ధి ఉద్యోగి శ్రీ కె. కె. విశ్వనాథం, శిక్షణకాలంలో శిబిరవాసులకు వివిధ విషయాలు బోధించారు.

ఆఖరు రోజున బుర్రకథ, హరికథ జరిగినవి.